తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690

సంపుటి:02 సంచిక :259 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 02 గురువారం జనవరి 2025 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

## నగర వాసులకు
# రేవంత్ తీపి కబురు
### మేడ్చెల్, శామీర్ పేటలకు మెట్రో పొడిగింపు
### డిపిఆర్ సిద్ధం చేయాలని ఎన్వీరెడ్డికి ఆదేశం

**హైదరాబాద్,జనవరి1తెలుగు వెలుగు:**



రాష్ట్ర ప్రభుత్వం నగర వాసులకు తీపి కబురు చెప్పింది. మెట్రో రైలు పొడిగింపులో కీలక అడుగు వేసింది. హైదరాబాద్ ఉత్తర భాగం నగరవాసుల మెట్రో రైల్ కల నెరవేరబోతోంది. హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్యారడైజ్- మేడ్చల్ (23 కిలోమీటర్లు), జేబీఎస్-శామీర్‌పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్ల డీపీఆర్‌ల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెంటనే డీపీఆర్‌లను సిద్ధం చేసి మెట్రో రైల్ ఫేజ్-2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు.

వివరాలు 2లో

## మహారాష్ట్రలో
# మావోలకు ఎదురుదెబ్బ
### సీఎం ఫడ్నవీస్ ఎదుట 11మంది మావోల లొంగుబాటు

**ముంబయి,జనవరి1తెలుగు వెలుగు:**



మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. బుధవారం గడ్చిరోలి జిల్లాలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమిక్షంలో ఈ మావోయిస్టులు లొంగిపోయారు. అయితే లోంగిపోయిన వారిలో.. తార్కా సిడం సైతం ఉన్నారు.

వివరాలు 2లో

## భగీరథమ్మ చెరువులో
# కూల్చివేతలు సక్రమమే
### హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

**హైదరాబాద్,జనవరి1తెలుగు వెలుగు:**



ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో కూల్చివేతలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమర్థించారు. నిబంధనలు పాటిస్తూనే ఆక్రమణలు కూల్చివేశామని ప్రకటించారు. 'నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయవచ్చు. ఇటీవల జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఇదే అంశంపై తీర్పు ఇచ్చింది. చట్టాలను పాటిస్తూ, కోర్టులను గౌరవిస్తూనే ఆక్రమణలు తొలగిస్తున్నాం. మానవతా దృక్పథంతో 24 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చాం' అని రంగనాథ్ వివరించారు. హైదరాబాద్ ఖాజాగూడలోని బ్రహ్మనికుంట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది.

వివరాలు 2లో



## అణుస్థావరాల జాబితా
# పరస్పర మార్పు
### ఒప్పందాన్ని మరో ఏడాది పొడించిన భారత్, పాక్

**న్యూఢిల్లీ,జనవరి1తెలుగు వెలుగు:**

భారత్, పాకిస్థాన్ తమ దేశాల్లోని అణు స్థావరాల జాబితాను పరస్పరం మార్పిడి చేసుకున్నాయి. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా పాటించాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒకరి దేశంలోని అణు కేంద్రాలపై మరో దేశం దాడి చేయకూడదనే ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఈ జాబితాను అందజేసుకున్నాయి. ఇరుదేశాలు ఏకకాలంలో ఈ పక్రియ పూర్తి చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. 'దౌత్యమార్గాల ద్వారా భారత్, పాకిస్థాన్ తమ అణు స్థావరాల జాబితాను పంచుకున్నాయి. ఏకకాలంలో ఈ పక్రియ పూర్తయ్యింది. కశ్మీర్ సమస్యతో పాటు సీమాంతర ఉగ్రవాదంపై కూడా రెండు దేశాల మధ్య జాబితా మార్పిడి జరిగింది. ఈ జాబితాను ఇలా ఇచ్చిపుచ్చుకోవడం ఇది వరుసగా 34వ సారి' ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా.. అణు స్థావరాలపై దాడులకు వ్యతిరేకంగా కుదిరిన ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు ఈ వివరాలను పరస్పరం అందజేసుకుంటున్నాయి. 1988 డిసెంబర్ 31న ఈ ఒప్పందంపై భారత్, పాక్ సంతకం చేశాయి. ఆర్టికల్-2 నిబంధన ప్రకారం ప్రతి సంవత్సరం అణు స్థావరాల సమాచారం అందజేసుకోవాలి. దీని ప్రకారం 1992 జనవరి 1 నుంచి ప్రతి సంవత్సరం అదే రోజు అణు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి.

## రైతులకు కేంద్ర ప్రభుత్వం
# శుభవార్త



- ఫసల్ భీమా యోజన పథకం పొడిగింపు
- కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంపు
- డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 లకే అందచేత
- రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగింపు
- కేంద్ర కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

వివరాలు 2లో

## ఫార్ములా ఈ కేసు
# లొట్టపీసు కేసు
### ఏదో రకంగా జైలుకు పంపాలని చూస్తున్నారు
### మీడియా సమావేశంలో కెటిఆర్ వ్యాఖ్యలు
### పార్టీ నేతలు, అభిమానుల న్యూ ఇయర్ శుభాకాంక్షలు

**హైదరాబాద్,జనవరి1తెలుగు వెలుగు:**



కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ అభిమానులు కెటిఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్ములా ఈరేస్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఏ తీర్పు వస్తుందో చూద్దామన్నారు. ఇందులో అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది అని ప్రశ్నించారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈకేసులో ఈడీ ఎదుట ఈనెల 7న హాజరుపై తన లాయర్లు నిర్ణయిస్తారని తెలిపారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని..తనకు న్యాయస్థానాల పై నమ్మకం ఉందన్నారు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. 'పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు' అంటూ సెటైర్ విసిరారు. రూ. 600 కోట్ల సంగతి అటుంచితే..

వివరాలు 11లో

## జూబ్లీ బస్ స్టేషన్
# ఆకస్మిక తనిఖీ
### సౌకర్యాలపై ప్రయాణికులతో మంత్రి పొన్నం ఆరా

**హైదరాబాద్,జనవరి1తెలుగు వెలుగు:**



సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్‌లో ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ పరిశీలించారు.. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు..

వివరాలు 2లో



# మోహన్ భగవత్‌కు కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ, జనవరి1తెలుగు వెలుగు:**

దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో బీజేపీ సైద్ధాంతిక మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ లేఖ రాశారు. కొత్త ఏడాది ఆరంభమైన బుధవారం, బీజేపీ రాజకీయాలకు

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## పాలకులు ఆత్మ విమర్శ చేసుకోవాలి !

దేశంతో పాటు ప్రపంచమంతా కొత్త సంవత్సరంలోకి అడుగిడిన వేళ..ప్రజలంతా కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని కోరుకుంటున్న వేళ..రాజకీయ నాయకులు, పాలకులు కూడా అదే ఆశయాలతో ముందుకు సాగితే దేశం పురోగమిస్తుంది. కానీ రాజకీయ నాయకులు ఎల్లవేళలా ఓటుబ్యాంకు దృష్టిలోనే ఆలోచనలు చేస్తున్నారు. అదే కోణంలో పథకాలు గానీ, పనులుగానీ చేస్తున్నారు. దీంతో దేశం ముందుకు సాగడం లేదు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం,రూపాయి పతనం వంటి సమస్యలన్నీ మనం సృష్టించుకున్నవే. వాటిని పరిష్కరించుకునే ప్రయత్నం చేయడం లేదు. ధరల అదుపునకు చర్యలు లేవు. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా..రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. కొనుగోలుదారులు మాత్రం అధికధరలతో అవస్థలు పడుతున్నారు. ఇకపోతే 140కోట్ల మంది భారతీయులు ఉన్న మన దేశంలో కూలీల కొరతను ఎదుర్కొంటున్నాం. వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. దీనికతంటికి పాలకుల విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులను చేసి, పనులకు దూరం చేస్తున్నారు. ఈ సమస్యలపై చర్చించి ముందుకు సాగాలన్న బలమైన సంకల్పం పాలకుల్లో కొరవడింది. ఐదేళ్లు గడిచేలోగా..మరో ఐదేళ్లకు వేసుకునే ప్రణాళికలతో పాలకులు సాగుతున్నారు. సమిష్టి కృషితో దేశాన్ని ముందుకు నడిపిస్తు న్నామని ప్రధాని మోడీ నూతన సంవత్సరానికి ముందు ప్రకటించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అలా అయితే భారతదేశం పురోగమించదని, ప్రజలు సమస్యలు, అప్పులు, పన్నుల భారం నుంచి బయటపడరని ప్రధాని మోడీ గుర్తించడం లేదు. ఇకపోతే భాగస్వామ్య పక్షాలుగా ఉన్నా టిడిపి,జనసేన తదితర పార్టీలు కూడా చొరవ తీసుకుని మంచి సలహాలు కూడా ఇవ్వలేక పోతున్నాయి. పెన్షన్లు 4వేలకు పెంచి పంచడమే గొప్ప ఘన కార్యాంగా ఎపి సిఎం చంద్రబాబు భావిస్తున్నారు. మంత్రులు, పార్టీ పెద్దల సలహాలు తీసుకుని పాటించే ఆనవాయితీ మోడీకి ఎలాగూ లేదు. కనీసం భాగస్వామ్య పక్షాలతో అయినా చర్చించే పరిస్థితి లేదు. ఇకపోతే గతేడాది అనేక ముఖ్య ఘట్టాలను మనం పరిశీలించవచ్చు. దేశ రాజకీయాలకు సంబంధించినంత వరకు 2024 ఒక చారిత్రక ఘట్టంగా భావించాలి. కొడిగట్టి పోతున్న కాంగ్రెస్‌కు నూనె పోసి దీపం వెలిగించిన ఘనత మోడీదే. మోడీ నిరంకుశ విధానాలతో కాంగ్రెస్ మళ్లీ బతికి బట్టకట్టింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం జరిగి శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ జరగడం ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నాం. కానీ అయోధ్యలోనే బిజెపి పతనం చెందింది. కారణమేమంటే అక్కడి స్థానికులకు లబ్ది కలిగేలా, వారికి దారి చూపేలా పథకాలు అమలు కాలేదు. అయితే గత సంవత్సరం భారతీయ జనతా పార్టీకి సంబంధించి అత్యంత కీలకమైనదిగానే చెప్పుకోవాలి. రామమందిర నిర్మాణం జరిగిన వెంటనే మోదీ ఎన్నికలకు వెళ్లి ఉంటే ఏమి జరిగేదో కాని, ఆయన ఉన్నట్లుండి వ్యూహం మార్చి పూర్తిగా మోదీ పేరుతోనే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దేశమంతటా మోదీ అనే వ్యక్తి ఆధారంగానే బీజేపీ ఎన్నికల బరిలోకి దిగింది. తన పేరు చెబితే దేశం దేశం ఏకమై ఉవ్వెత్తున జనం ముందుకు వచ్చి ఓటు వేస్తారని ఊహించుకున్న మోదీ 400 సీట్లు సాధిస్తామని చెప్పుకున్నారు. కాని ఈ ప్రయోగం అంతగా సఫలీకృతం కాకపోవడంతో బీజేపీ కేవలం 240 సీట్లకే పరిమితమయింది. ఇదో రకంగా మోడీకి శరాఘాతంగా భావించాలి. ఈ విఘాతాన్ని అధిగమించాలంటే హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడం తప్పదని మోదీ గ్రహించారు. అందుకే అన్నిశక్తులూ ఒడ్డి, అన్ని రకాల వ్యూహాలు పన్ని ఈ రెండు రాష్టాల్లో బీజేపీ గెలుపొందేలా చేయడంతో దేశ రాజకీయ చిత్రపటంపై తనకు తిరుగులేదని అనిపించుకున్నారు. ఎన్నికల్లో గెలవడం తెలుసుకున్న మోడీ ప్రజల మనసులను మాత్రం గెలవలేకపోతున్నారు. ఆయన అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజలను నరకయాతన పెడుతున్నా సమీక్షించుకోవడం లేదు. ఈ క్రమంలో 2025 ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీజేపీకి సంబంధించి కీలక సంవత్సరంగా భావించాలి. మారుతున్న ప్రపంచ రాజకీయాల నేపథ్యంలో భారత్‌లో కూడా మార్పులు రావాల్సి ఉంది. రాజ్యాంగం, కులగణన, అదానీ కుంభకోణం వంటి అంశాలను లేవనెత్తుతున్న కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం కూడా అంత సులభం కాదు. పార్లమెంట్ చర్చలకు వేదిక కాకుండా కుమ్ములాటలకు రంగస్థలం కావడంపై ప్రతిపక్షాల కంటే మోదీయే జవాబుదారీ కావల్సి ఉంటుంది. మోడీ ఇంతవరకు గట్టిగా నిలబడి ఏదేని సమస్యపై చర్చించిన దాఖలాలు లేవు. పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం లేకుండా పోతున్నది. 2024లో దేశంలో దాదాపు పది సంవత్సరాల తర్వాత జాతీయ స్థాయిలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం, ఈ ప్రభుత్వంలో తెలుగుదేశం వంటి దక్షిణాది పార్టీ ప్రధాన భాగస్వామి కావడం, ప్రధాన రాజకీయ పార్టీలు రెండు ప్రధాన కూటములుగా ఏర్పడడం మరో ముఖ్యమైన పరిణామం అని చెప్పక తప్పదు. బీజేపీ, కాంగ్రెస్ కూటములకు చెందని ప్రాంతీయ పార్టీలు అస్తిత్వ పరీక్షను ఎదుర్కొంటున్నాయి. బీఆర్ఎస్, బీజేడి, వైసీపీ, ఆమ్‌ఆద్మీ పార్టీలు మనుగడకోసం కష్టపడు తున్నాయి. 2025 ఈ విషయంలో మరింత స్పష్టత నిస్తుందనడంలో సందేహం లేదు. అయితే మోడీ తన ఆర్థిక విధానాలను, పాలనా తీరును సమీక్షించుకోక తప్పదు. లేకుంటే మోడీ అస్తిత్వం కూడా ప్రశ్నార్థకం కాగలదు. దేశానికి దిశదశ చూపేలా రాజకీయాలు చేయాలి. ప్రజల బాటలో నడవాలి. అప్పుడే మోడీ నిలుస్తారు.

# రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ,జనవరి1తెలుగు వెలుగు:** దేశవ్యాప్తంగా రైతుల కోసం చేపట్టిన.. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ భేటీలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అవన్నీ రైతుల సంక్షేమం కోసమే కేంద్ర కేబినెట్ ఈ నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను మరింతగా మెరుగుపరచాలని నిర్ణయించారు. ఈ పథకం రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చిందన్న కేంద్రం.. కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంచుతూ ఆమోదం తెలిపింది. దీంతో రైతుల పంటలకు మరింత రక్షణ లభించడంతో పాటు నష్టాల పట్ల ఆందోళన తగ్గనుంది. అలాగే, 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందజేసేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. 2025లో తొలి క్యాబినెట్ భేటీని ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు అంకితం చేశారన్న అశ్వినీ వైష్ణవ్.. రైతుల సంక్షేమం గురించి ఈ భేటీలో చర్చ జరిగిందన్నారు. రెండు పంటల బీమా పథకాలను కేంద్రం 2025-26 వరకు పొడిగించినట్లు తెలిపారు. వీటిని 15వ ఆర్థిక సంఘం కాలానికనుగుణంగా పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకాలకు 2020-21 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు రూ.66,550 కోట్లు కేటాయించగా.. దాన్ని 2021-22 నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరాలకు గాను రూ.69,515.71 కోట్లకు పెంచారు. ఈ పంటల బీమా పథకాల అమలులో సాంకేతికతను వినియోగించేందుకు రూ.824.77 కోట్ల కార్పస్‌తో ప్రత్యేక నిధి ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఈ టెక్నాలజీ వినియోగంతో పంట నష్టం అంచనాలను త్వరగా తెలుసుకోవడంతో పాటు క్లెయిమ్ సెటిల్‌మెంట్, వివాదాలను తగ్గించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. క్యాబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం మాది. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణం. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేశాం. వారి విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన తొలి రోజు భేటీ అయిన.. ఈ తొలి కేబినెట్‌ను రైతులకు అంకితం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ఇక ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. డీఏపీ ఎరువులపై అదనపు భారాన్ని భరించాలని కేంద్రం నిర్ణయించిందని సోదాహరణగా ఆయన వివరించారు. 2014లో ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి గతేడాది వరకు.. అంటే 2024 చివరి వరకు.. ఎరువుల సబ్సీడీ కింద రూ. 11.9 లక్షల కోట్లను కేంద్రం ఖర్చు చేసింది. అదే విధంగా 2024లో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రైతుల కోసం రూ. 6 లక్షల కోట్ల విలువైన 23 కీలక నిర్ణయాలను కేంద్రం తీసుకుంది.

## నగర వాసులకు రేవంత్ తీపి కబురు

మొదటిపేజీ తరువాయి

పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్ల డీపీఆర్ తయారీ విషయంపై చర్చించి ఈ మేరకు సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి తాడ్‌బండ్, బోయిన్‌పల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఆర్ఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్ వరకు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. జేబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి విక్రమ్‌పురి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకీంపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్‌పేట్‌కు 22 కిలోమీటర్ల మేర ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ.. సీఎంకు వివరించారు.మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్ల రూట్ మ్యాప్‌లపై తనకు మంచి అవగాహన ఉందని సీఎం ప్రస్తావించారు. రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలు తీసుకోవాలని మెట్రో ఎండీని సీఎం ఆదేశించారు. డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు మెట్రో ఎండీ తెలిపారు. మెట్రో ఫేజ్-2 'ఏ' భాగం మాదిరిగానే 'బి' భాగాన్ని కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని సీఎం ఆదేశించినట్టు చెప్పారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం అనుమతి కోసం పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని.. ఈ మేరకు వెంటనే డీపీఆర్, ఇతర అనుబంధ డాక్యుమెంట్ల తయారీ చేపడుతున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

## భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు సక్రమమే

మొదటిపేజీ తరువాయి

నోటీసులు జారీ చేసి 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీసింది. దీనిపై గతంలో హైడ్రా కమిషనర్‌కు స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే కొనసాగిస్తున్నారని, ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఖాజాగూడలో చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతమంటూ నిర్మాణాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య తదితరులు మంగళవారం అత్యవసరంగా భోజన విరామ సమయంలో విచారించాలంటూ (లంచ్ మోషన్) పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నం.18/ఇలో 12640 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారన్నారు. హైడ్రా తరఫు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తరువాతే చర్యలు చేపట్టారన్నారు. జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అనుమతుల్లేకుండా పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టారన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా అంటూ న్యాయమూర్తి నిలదీశారు. కనీసం బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని అన్నారు. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని ప్రశ్నించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ల వివరణ తీసుకున్నాక.. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల్లేకుండా పిటిషనర్లు ప్రహరీ సహా ఏవైనా నిర్మాణాలు చేపట్టినట్లయితే వాటిని జీహెచ్ఎంసీ కూల్చివేయవచ్చని పేర్కొంటూ పిటిషన్‌పై విచారణను మూసివేశారు. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు.

## మహారాష్ట్రలో మావోలకు ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి

గడ్చిరోలిలో గతంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండేదని.. అలాంటి ప్రాంతంలో పోలీసులు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గడ్చిరోలి ప్రాంతాన్ని ఛత్తీస్‌గఢ్‌తో అనుసంధానం చేస్తూ.. రహదారిని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే మొబైల్ టవర్లు సైతం నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. ఇక మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు.. ఇటీవల నాగపూర్‌లో ముగిశాయి. ఈ సమావేశాల్లో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ.. గత ఏడాది 33 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారని చెప్పారు. ఇక గడ్చిరోలి జిల్లా ఉత్తర భాగం పూర్తిగా మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వివరించారు. అలాగే 55 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయగా.. 33 మంది లొంగిపోయారని తెలిపారు. మావోయిస్టులపై తమ ప్రభుత్వం పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇక వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేసేందుకు మూడేళ్ల కాలపరిమి విధించుకున్నామని ఈ సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ గుర్తు చేశారు. మరోవైపు గడ్చిరోలి ప్రాంతానికి చెందిన వందలాది యువత పోలీస్ శాఖలో చేరారన్నారు. వారిలో 33 మంది యువకులు మావోయిస్టులు బాధితులు ఉన్నారని వివరించారు. ఇక మావోయిస్టుల అగ్రనేతలు సైతం లొంగి పోయి జనజీవన స్రవంతిలో కలిశారన్నారు. 2026, మార్చి మాసాంతం నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకొంది. అందుకోసం తనదైన శైలిలో ముందుకు వెళ్తుంది. ఇప్పటికే దేశంలోని చాలా రాష్టాల్లో మావోయిస్టుల ప్రభావం భాగా తగ్గిపోయింది. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే.. తెలుగు రాష్టాలు, జార్ఖండ్, బిహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్టాల్లో వారి ప్రాబల్యం దాదాపుగా తుడిచి పెట్టుకుపోయింది. ఇక ఛత్తీస్‌గఢ్‌లో మాత్రం వారి ప్రాబల్యం కొంత స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో ఆ రాష్ట్రంలో సైతం భద్రత దళాలు, స్థానిక పోలీసుల సహాయంలో కూబింగ్ తీవ్రతరం చేసింది.అందులోభాగంగా పలు ఎన్‌కౌంటర్లు సైతం చోటు చేసుకున్నాయి. ఎన్‌కౌంటర్లలో దాదాపు 27 మంది అగ్రనేతలు మరణించిన విషయం విధితమే. ఇక దేశంలో మావోయిస్టుల నిర్మూలన కోసం .. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ.. కీలక సూచనలు చేస్తున్నారు.

## జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

మొదటిపేజీ తరువాయి

క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఏశిబ లో ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్సిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు. బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు . షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తె చర్యలు తప్పవని హెచ్చరించారు.. డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. ఎ÷-లాట్ ఫాం లను పరిశీలించారు. ఎ÷-లాట్ ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి ఇతర అధికారులు ఉన్నారు..

## మోహన్ భగవత్‌కు కేజ్రీవాల్ లేఖ

మొదటిపేజీ తరువాయి

సంబంధించి పలు ప్రశ్నలు సంధించారు. బీజేపీ తప్పులకు ఆర్ఎస్ఎస్ మద్దతిస్తుందా? అని కేజ్రీవాల్ నిలదీశారు. 'బీజేపీ నేతలు బహిరంగంగా డబ్బులు పంచుతున్నారు. ఓట్లు కొనేందుకు ఆర్ఎస్ఎస్ మద్దతిస్తుందా? దళిత, పూర్వాంచల్ ప్రజల ఓటర్లను పెద్ద ఎత్తున ఓటరు జాబితాల నుంచి తొలగిస్తున్నారు. ప్రజాస్వామ్యానికి ఇది మంచిదని ఆర్ఎస్ఎస్ భావిస్తుందా? ప్రజాస్వామ్యాన్ని బీజేపీ నిర్వీర్యం చేస్తోందా?' అని కేజ్రీవాల్ ఆ లేఖలో ప్రశ్నించారు. కాగా, కేజ్రీవాల్ లేఖపై బీజేపీ ఘాటుగా స్పందించింది. 'అబద్ధాలు, మోసం అనే మీ తప్పుడు అలవాట్లను వదిలిపెట్టి మీలో అర్థవంతమైన మార్పు తీసుకువస్తారని ఆశిస్తున్నాం' అని ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. ఈ మేరకు అరవింద్ కేజ్రీవాల్‌కు తాను లేఖ రాసినట్లు ఆయన వెల్లడించారు.

## తొలి రోజు రూ.79 వేలు దాటిన బంగారం..

### అదే బాటలో వెండి..!

తెలుగు వెలుగు ప్రతినిధి



కొత్త సంవత్సరంలో తొలి రోజు బులియన్ మార్కెట్లో ధగధగలు నమోదయ్యాయి. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం ధర తులం రూ.440 వృద్ధి చెంది రూ.79,390 పలికింది. స్టాకిస్టులు తాజాగా కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇవ్వడంతో బంగారం ధర పెరిగింది. మంగళవారం తులం బంగారం ధర (99.9 శాతం స్వచ్ఛత) రూ.78,950 పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర బుధవారం రూ.440 వృద్ధితో రూ.78,840లకు చేరుకున్నది. మంగళవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం ధర రూ.78,400 వద్ద స్థిర పడింది.మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.800 వృద్ధితో రూ.90,500 వద్ద స్థిర పడింది. మంగళవారం కిలో వెండి ధర రూ.89,700 పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్) లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ బంగారం తులం ధర ఫ్లాట్ గా రూ.76,893 పలికింది. సిల్వర్ కాంట్రాక్ట్ మార్చి డెలివరీ కిలో వెండి ధర రూ.28 పతనమై రూ.87,550 వద్ద స్థిర పడింది. నూతన సంవత్సరం సందర్భంగా అంతర్జాతీయ మార్కెట్లకు బుధవారం సెలవు అని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.

# సంగారెడ్డి జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు..

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

డిసెంబర్ 31 అర్ధరాత్రి మద్యం తాగి రోడ్డు ఎక్కి, పట్టుబడిన 282- మంది మందు బాబులకు జరిమానం.. న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి, జైలుకు తరలించడం జరుగుతుంది.

భాద్యత మరిచి, ట్రాఫిక్ రూల్స్ పాటించిని వారికి సంవత్సరం పొడవునా ఇదే పరిస్థితి.. మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి దూరంగా ఉండండి జిల్లా ను డ్రగ్ ఫ్రీ జిల్లా గా మార్చడంలో మీ వంతు సహకారం అందించండి : జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. గారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్ గారు మాట్లాడుతూ.. ముందుగా సంగారెడ్డి జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెండు రోజులుగా జిల్లా యంత్రాంగం అంతా కట్టుదిట్టమైన భద్రత పరమైయాన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు వివరించారు. కేవలం 31 డిసెంబర్ నాటి అర్ధ రాత్రి మద్యం తాగి రోడ్డు ఎక్కివాహనాలు నడిపిన 282- మంది మందు బాబులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి, జైలుకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ వాహనాల తనిఖీలు సంవత్సరం పొడవుతున్న ఉంటాయని, ప్రజలు ఎవ్వరు కూడా ట్రాఫిక్ నియమాలను ఉల్లంగించకూడదని, బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను పాటించవలసిందిగా జిల్లా ప్రజలను కోరడం జరుగుతుంది. అదేవిధంగా ట్రాఫిక్ నియమనిబంధనలను ఉల్లంగించి, వాహనాలు నడిపిన వారికి జరిమానాతో పాటు, జైలుకు పంపించడం జరుగుతుందన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ కొన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుంది. అందులో సైబర్ నేరాల గురించి మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి ట్రాఫిక్ నియమాల గురించి మరియు ఉమెన్ సేఫ్టీ గురించి జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడానికి గాను స్పెషల్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని, తద్వారా జిల్లా ప్రజలలో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మాదక ద్రవ్యాల దుర్వినియోగం విషయమై సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో ఇప్పటికే ఏర్పాటు చేసిన %ూ-ఛ్గుఎ% ద్వారా సత్ఫలితాలను రాబట్టడం జరిగిందని. అదేవిధంగా ఈ %ూ-ఛ్గుఎ% పనితీరు మరింత మెరుగుపరిచి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు అన్నారు. అదేవిధంగా మీ చుట్టూ ఏవైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ నెంబర్ 871265677 కు సమాచారం అందించవలసిందిగా జిల్లా ప్రజలను కోరడం జరుగుతుంది. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.





## డీసీసీబీ బ్యాంక్ నూతన సంవత్సర క్యాలెండర్ నీ ఆవిష్కరించిన

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 01**

నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి గారి నివాసంలో బుధవారం రోజున జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ లిమిటెడ్ మెదక్ యొక్క 2025 నూతన సంవత్సర క్యాలెండర్ నీ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆవిష్కరించారు. మరియు ఈ కార్యక్రమంలో వారితో పాటు దీపక్ రెడ్డి యువ నాయకుడు,నారాయణ జాదవ్ ఎస్టీ సెల్ నాయకుడు మరియు డీసీసీ బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**



డిసెంబర్ 31%ర్% జిల్లా వ్యాప్తంగా అర్ధ రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 246 మంది. %ూజజ×ణజుచీ ఖీ=జుజు- ×చీజ×ణజుచీ ఖీ=జుజు% యే లక్ష్యంగా ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో 31%ర్% వేడుకలు ... నల్లగొండ జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పి గారు తెలియజేస్తూ, నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ప్రజల భద్రత కొరకు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి %ూజజ×ణజుచీ ఖీ=జుజు- ×చీజ×ణజుచీ ఖీ=జుజు% ఏ లక్ష్యంగా గత మూడు రోజులుగా జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకునేల కట్టుదిట్టమైన భద్రత పరమైయాన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కేవలం 31 డిసెంబర్ నాటి అర్ధ రాత్రి మద్యం తాగి వాహనాలు నడుపుతూ 246 పట్టుబడ్డారని వీరందరినీ న్యాయ స్థానం ముందు హాజరు పరచడం ద్వారా జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవడం అభినందనీయం అని తెలిపారు.

## మంత్రి పొన్నం కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

### హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 1**

హుస్నాబాద్ లో బుధవారం రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని హుజురాబాద్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గూడూరి రాజేశ్వరి స్వామిరెడ్డి ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఈ సందర్భంగా కొలిపాక శంకర్ నీ హుజురాబాద్ హనుమాన్ కమిటీ చైర్మన్ గా నియమించిన సందర్బంగా మంత్రి కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపి ప్రమాణ స్వీకరానికి సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు..



## కొత్త న్యూస్ చానల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 1 తెలుగు వెలుగు :**

వికారాబాద్ పట్టణంలో బుధవారం కొత్తగా ప్రారంభమైన ఏ.ఎం.ఆర్ న్యూస్ కార్యాలయాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం, కార్యాలయంలో చానెల్ లోగోను ఆవిష్కరించి, చానెల్ దిశ దశలను ప్రజల ముందుంచారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి మురళీ అలాగే ప్రముఖ నాయకులు ఆసిఫ్ శ్రీనివాస్ ముదిరాజ్ విజయ్ పాల్గొన్నారు.చానెల్ బృందం సభ్యులు అరుణ్ రెడ్డి,రామచందర్,రాజు,అరిఫ్,తుల్జారం,సిద్దు,ప్రేమ్ కుమార్ వంటి ప్రముఖులు కూడా ఈ వేడుకలో భాగమయ్యారు. ఏ.ఎం.ఆర్ న్యూస్ స్థానిక అంశాలను మరియు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం ద్వారా ప్రజల న్యాయపరమైన హక్కులకు మద్దతు ఇస్తుందని, నిజాయితీతో కూడిన వార్తలను అందించాలని వారు అభినందించారు. ఈ కొత్త చానెల్ ద్వారా వికారాబాద్ ప్రాంతానికి మరింత గుర్తింపు కలిగించాలని అందరూ ఆకాంక్షించారు.



## అలియా తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు కై మంత్రి కోమటిరెడ్డి , సీతక్క, బొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసిన

### ఆలియా తండా గ్రామస్తులు

**ఖమ్మం కారేపల్లి తెలుగు వెలుగు.**

ఉసిరికాయ పల్లి: ఉసిరికాయ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అలియా తండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటుకు ఎమ్మెల్యే రామదాసు నాయక్ గారి సహకారంతో చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ అంశం పై మంత్రివర్గ సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , మరియు సీతక్క, శ్రీనివాస్ రెడ్డి నీ ఆలియా తండా గ్రామస్తులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆలియా తండా గ్రామస్తులతో మాట్లాడి, వారి అభ్యర్థనలు మరియు గ్రామ అభివృద్ధి పై చర్చించారు. ఆయన, కొత్త ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటుతో గ్రామ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని, అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామానికి త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.గ్రామస్తులు మంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, తమ గ్రామం కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్ఫూర్తిదాయకంగా స్వీకరించి గ్రామాభివృద్ధి కోసం తమ గ్రామ పంచాయతీని సపరేటు గ్రామపంచాయతీ గా చేయాలని వేడుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో ఉసిరికాయ పల్లి అఖిలపక్షం నాయకులు, మాజీ ఆర్.టి.ఐ కమిషనర్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు





## వికారాబాద్ పట్టణ బి ఆర్ స్ పార్టీ మైనారిటీ అధ్యక్షులుగా

### ముర్తుజా ఆలీ నియామకం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 1 తెలుగు వెలుగు :**

వికారాబాద్ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వికారాబాద్ పట్టణ బి ఆర్ స్ పార్టీ మైనారిటీ అధ్యక్షులుగా ముర్తుజా ఆలీ ని జనరల్ సెక్రటరీగా ఎండీ అఫ్జల్ పాషా (షకీల్)ని మైనారిటీ ఉపాధ్యక్షులుగా ఎండీ ఫరీద్ ని నియమించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ కార్యక్రమంలో వికారాబాద్ బి ఆర్ స్ పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఎండీ నయీమ్, కౌన్సిలర్ అనంత్ రెడ్డి, గోపాల్, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ కుమార్, వికారాబాద్ మండల మాజీ సర్పంచ్ ల సంగం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పి ఏ సి స్ వైస్ చైర్మన్ పాండు, మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు గయాజ్, నాయకులు గఫ్ఫార్, కొత్రేపల్లి ఇస్మాయిల్, మహమూద్ ఆలీ, మున్వర్, సమీర్, ఖలీల్, మాజీ ఎంపీటీసీ అల్లపురం శ్రీనివాస్ సోషల్ మీడియా అధ్యక్షులు మల్లేష్, అనిల్ నాయకులు రమణ, శివ కుమార్, మహిపాల్ రెడ్డి, సుభాన్ రెడ్డి, అశోక్, గాండ్ల మల్లికార్జున్, దారుర్ మండలం యువజన విభాగం అధ్యక్షులు జైపాల్ రెడ్డి, నారాయణ పూర్ మల్లేష్, శివరాం నగర్ కిషోర్, సన్నీ, వీర్లపల్లి జైపాల్, సుభాష్, ఎనికెపల్లి ప్రవీణ్, వెంకటాపూర్ తండా యువజన విభాగం అధ్యక్షులు శీను తదితరులు పాల్గొన్నారు.





## సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేసిన

### నీలం మధు..

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్రాని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి గారు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని హైదరాబాదులోనీ ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్. దీనికి స్పందనగా ముఖ్యమంత్రి కూడా చిరునవ్వుతో నీలం మధు ముదిరాజ్ కు అందరూ బాగుండాలని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఓ పక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని నీలం మధు ముదిరాజ్ తెలిపారు. అర్అర్ఆర్, మూసీ నది ప్రక్షాళన వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టి ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మనందరం ఎల్లవేళలా అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పాలన అంటే ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనమని తెలిపారు.



# మహిళలను రక్షణ కల్పించడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలం

## సిపిఐ మండల మహిళా శ్రామిక అనసూయయాదవ్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సదాశివపేట దేశంలో రోజుకు మహిళలపై అత్యాచారాలు అత్యలు పెరిగిపోతున్నాయని వాటిని కట్టడి చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సిపిఐ మండల శ్రామిక మహిళా నాయకురాలు తెలిపారుబుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం పై విధంగా అన్నారు ఈ నూతన సంవత్సరంలోనైనా మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించి మహిళలకు వారికి 50% రిజర్వేషన్లు అమలు చేయాలని ఆమె ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఎన్ని చట్టాలు వచ్చిన మహిళలపై హత్యలు అత్యాచారాలు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఏ దేశంలోనైనా మహిళలను పూజింపబడతారో ఆ దేశం సుభిక్షంగా ఉంటుందని ఈ అంశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు ఇప్పటికే మహిళలు అన్ని రంగాల్లో వివక్ష గురవుతున్నారని అభద్రత భావంతో జీవిస్తున్నారు మహిళలు ఈ దేశంలో ఈ రాష్ట్రంలో స్వేచ్ఛగా జీవించాలంటే కామాంధులపై మహిళలను వేధించే వారిపై కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో సాధకలి బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు



# ఉపాధి కూలీల నూతన సంవత్సర వేడుకలు

## జీళ్ళచెరువులో ఉపాధి కూలీల నూతన సంవత్సర వేడుకలు

**తెలుగు వెలుగు కూసుమంచి జనవరి 1**

కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య గారు కొండా శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ తో పాటు ఉపాధి కూలీలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. నూతన సంవత్సర కేక్ ను కూలీలు కట్ చేయగా, వారికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ దేవదేవుళ్ళు ప్రజలను చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐతగాని నాగేశ్వరరావు, అంబాల రామనాధం, గుండమాల పుల్లయ్య, వీరన్న, ఐతగాని బసవయ్య, కందుల పిచ్చయ్య,కొండం వెంకన్న, అనసూర్య, సునితా, ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

## గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**కూసుమంచి తెలుగు వెలుగు**

2025 నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆనందాన్ని పంచాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆకాంక్షించారు..ఈ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, ఆరోగ్యం, శాంతి, ఇంటింటా ఆనందాలు ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని, ప్రజలకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.. ఇందిరమ్మ రాజ్యం లో ఇంటింటా సౌభాగ్యం కలగాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటా సంక్షేమ సిరులు కురవాలని అన్నారు..



# బచ్చోడు సంతను ప్రారంభించిన

## రామ సాయం అరవింద్ రెడ్డి

**తెలుగు వెలుగు కూసుమంచి**

బచ్చోడు గ్రామంలో వారంతపు సంత అంగడి ఈరోజు ప్రముఖ సీనియర్ న్యాయవాది రామ సాయం అరవింద్ రెడ్డి లాంఛనంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వ్యాపారులు రకరకాల కూరగాయలు తీసుకొని బచ్చోడు సంతకి రావటం వల్ల ప్రజలు చాలా ఆనందంగా కొనుగోలు ప్రారంభించారు చుట్టూ సెంటర్ గా ఉన్న బచ్చోడు గ్రామంలో సంత పడటం చుట్టూ గ్రామాల ప్రజలను సౌకర్యంగా ఉందని అరవింద రెడ్డి అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు వ్యాపార వర్గాలు చాలా సంతోషంగా ఉన్నాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పల్లె మల్లయ్య. వేములపల్లి మల్లికార్జున్. అంగిరేకుల నరసయ్య. తిమ్మిడి హనుమంతరావు.. జక్కుల యాదగిరి. తాటికొండ అనంత చారి.దారమల ఉపేందర్. గొర్రెపాటి రమేష్. అంగిరేకుల రమణ. వేములపల్లి రామయ్య. బింగి రమేష్. గొర్రెపాటి వీరస్వామి. గుండమాల ఉపేందర్. దారమళ్ళ వెంకన్న. మాజీ ఉప సర్పంచ్ అంగిరేకుల వెంకన్న. నందిపాటి పుల్లయ్య. గొర్రెపాటి నరసయ్య తదితరులు.



# ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

నూతనసంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని అయన నివాసంలో కూకట్పల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిశారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ తో పాటు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# సిద్ధి వినాయకుడిని దర్శించుకున్నా

## డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 01**

నారాయణఖేడ్ నియోజకవర్గం నూతన సంవత్సరం సందర్బంగా న్యాల్కల్ మండలంలోని రేజింతల్ సిద్ధివినాయకుడిని పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బుధవారం రోజున దర్శించుకొని ఈ నూతన సంవత్సరంలో నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని సిద్ది వినాయకుని కోరుకున్నామన్నారు. వారితో పాటు పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ గోవింద్ రావ్. బి రాజు, తదితరులు దర్శించుకున్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేసిన

## పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ తో మర్యాదపూర్వకంగా కలిసిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.



# రోగులకు పండ్లు పంపిణీ చేసిన

## తిరుపతి ఎంపీ గురుమూర్తి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తిరుపతి నగరంలోని రుయా ఆస్పత్రిలో ఎముకలు, కీళ్ల విభాగంలోని రోగులకు తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి పండ్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రుయాలో రోగులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు పండ్ల పంపిణీకి పెట్రోలియం కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ కూడా అయిన తిరుపతి ఎంపీని ఆహ్వానించారు. ఇండియన్ ఆయిల్ కేర్స్ కార్యక్రమం కింద రోగులకు పండ్ల పంపిణీని చేపట్టారు.ఈ సందర్భంగా రోగులతో ఎంపీ మాట్లాడుతూ సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుంటారని రోగులకు ఎంపీ ధైర్యం చెప్పారు. రోగులను త్వరగా కోలుకునేలా చేసేందుకు వైద్యులు, ఇతర సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని గురుమూర్తి కోరారు. రోగులకు పండ్ల పంపిణీ సేవా కార్యక్రమాన్ని చేపట్టిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ను ఎంపీ ప్రశంసించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్తో పాటు మిగిలిన ప్రభుత్వ రంగ చమురు సంస్థల వారికి ఎంపీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ డివిజనల్ మేనేజర్ రోహిత్ మోహన్, ఇండియన్ ఆయిల్ సిబ్బంది, రూయా హాస్పిటల్ వైద్యాధికారులు పాల్గొన్నారు.










# ముఖ్యమంత్రికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## డాక్టర్ సత్యం శ్రీరంగం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కూకట్ పల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



# ఛలో కరీంనగర్ డీజేఎఫ్ రాష్ట్ర మహాసభ గోడ ప్రతుల ఆవిష్కరణ.

**తెలుగు వెలుగు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జనవరి 1**

మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లి మండల డీజేఎఫ్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ (డీజేఎఫ్) ఛలో కరీంనగర్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. డీజేఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మోకనపల్లి బద్రి పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో విలేకరులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, అదే విధంగా జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు 1). జర్నలిస్టుల ఇంటి నిర్మాణం కొరకు 200 గజాల ప్రభుత్వ స్థలము, 2). జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలలో ఉచిత విద్య, 3).సమాజ శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తూ ఎలాంటి జీతభత్యాలు లేకుండా నిస్వార్థంగా పనిచేస్తున్న క్రమంలో ఆరోగ్యం క్షీణిస్తుంది కాబట్టి, ఉచిత వైద్యం అందాలనే నినాదంతో ప్రస్తుత అధికార పార్టీకి తెలియజేయడం కొరకు, ఉద్యమాల పోరుగడ్డ, డీజేఎఫ్ పురిటిగడ్డ కరీంనగర్ జిల్లాలో నిర్వహించుకునే ఈ బ్రహ్మాండమైన కార్యక్రమానికి ప్రజా సమస్యలపైనే కాదు, మా విలేకరుల సమస్యలు కూడా ముఖ్యమేనని, మన కోసం పోరాడే ఉద్యమమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా డిజెఎఫ్ ప్రధాన కార్యదర్శి బర్ల తిరుపతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అనపర్తి కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. యూసుఫ్ జిల్లా ట్రెజరీ చొప్పదండి జనార్ధన్, డీజేఎఫ్ మండల కార్యదర్శి సంతోష్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎనగందుల దత్తు, ప్రధాన కార్యదర్శి శంభోజుల శ్రీనివాస్, కోశాధికారి సన్నెపెల్లి మోసెస్ కిరణ్ కుమార్, ఎల్తూరి శంకర్, హరికృష్ణ, సలీం, అదే విధంగా తదితర డీజేఎఫ్ సభ్యులు, బెల్లంపల్లి జర్నలిస్టు మిత్రులు అధిక మొత్తంలో పాల్గొని విజయవంతం చేశారు.




# సిపిఐ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబరాలు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సదాశివపేట. భారత. కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈరోజు నూతన సంవత్సర 2025.సంబరాలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం తాజుద్దీన్ కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు వాలి సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరమంతా అందరికీ మంచి జరగాలని అందరూ సుఖశాంతులతో అన్నదమ్ముల వలె కలిసి ఉండాలని కులమతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని ప్రజా పోరాటాలు వర్ధిల్లాలని ఓవరాల్ గా అందరికీ మంచి చేకూరాలని కాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ షఫీ %నూ×ఖజ% నాయకులు శంకరప్ప మగ్దుమ్ నగర్ ఇన్చార్జ్ . సాదిక్ అలి రైతు సంఘం నాయకులు కె విష్ణువర్ధన్ రెడ్డి ముస్తఫా ఎండి బషీర్ టీ ప్రభాకర్ ఎండి గౌస్ లింగం యాదవ్ మహిళా నాయకులు సిపిఐ శ్రామిక మహిళా నాయకురాలు అనసుజ .బజ్జమ్మ ఉద్యమ మహిళా సమాఖ్య నాయకురాలు %=% లక్ష్మి .దేవి బాయ్ .. బిపాషా శంకరమ్మ రజిని యాదమ్మ తదితరులు పాల్గొన్నారు





# విజయవంతమైన అరుణోదయ సాంస్కృతిక 50 వసంతాల సభ

**తెలుగు వెలుగు ఖమ్మం జనవరి 1**

మనదేశంలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందుతున్న క్రమంలో, సామ్రాజ్యవాద, భూస్వామ్య సగ్న, అర్ధనగ్న సాహిత్యం, విష సంస్కృతి ప్రజల మెదళ్ళను, మనస్సులను కలుషితం చేస్తున్నాయన్నారు.పాట శ్రమ నుండి పుట్టి, శ్రమజీవుల కోసం కాకుండా, బంగ్లాల్లో ఉండే వారిని కీర్తించేదిగా పెట్టుబడిదారీ వర్గాలు మార్చుకుంటున్నప్పుడు, పాట ప్రజలను మేల్కొల్పాలని, కదనరంగాన దూకాలనీ, డప్పు, డోలక్, జముకు, తబలా, కంజర నాదాలు మారుమ్రోగిస్తూ, దోపిడీ వర్గాల కోటలను కూలగొట్టి, వర్గ పోరాటాలలో కదిలించేది, మరోప్రపంచపు ఎర్రబావుటానెత్తి పెట్టేదిగా, మారుతుందన్నారు. ప్రజాకళాకారులు, కళకంకితమై జనంలో తిరుగాడే సఫ్దర్ హష్మి, గద్దర్, తదితర కవులు, కళాకారులు శత్రువు సం ధించిన తూటాలకు నేలకొరికినారన్నారు . పాటకు చావులేడినీ చాటారు.అరునోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ,నేడు ఆర్.ఎస్.ఎస్., వి.హెచ్.వి., బజరంగ్ దళ్ మతోన్మాద మనువాదులు కులం కుళ్ళును, మతం మంటలను రెచ్చగొట్టి, ప్రజలను చీల్చి, ప్రశ్నించే భావజాలాన్ని లేకుండా కుట్ర పన్నుతున్నారన్నారు . గుజరాత్, ఉత్తర ప్రదేశ్, శంభాల్, మణిపూర్, ఢిల్లీ, కర్ణాటక, కాశ్మీర్ రాష్ట్రాలలో మతమారణ కాండలను కొనసాగించి, అమాయక ప్రజల రక్తం జుర్రు కుతాగుతున్నారన్నారు .ఈ నేపథ్యంలో "కళ కళకోసం కాదు కళ ప్రజల కోసమని" శ్రీ శ్రీ నినాదాన్ని ముందుకు తీసుకుపోతుందన్నారు . అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య "నూరుపూలు వికసించనీయి వేయి ఆలోచనలు సంఘర్షించనీయి" స్పూర్తితో, ప్రజల పాటలు రాసి, పాడుతుంది అరుణోదయ గజ్జగట్టి అడుతుందన్నారు.సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జున్ రావు మాట్లాడుతూ "అన్న అమరుడురా!" మన 'మన రామనర్సయ్య లాంటి పాటను నిత్యం ప్రజల నోళ్ళలో కదలాడుతూనే వుంది. "ఉయ్యాలో జంపాల ఈ దోపిడీ కూలదోయాలని", "లాల్ సలామ్, లాల్సలామ్, లాల్సిలామ్" అని విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ, విద్యార్థి లోకంలోకి విస్తృతంగా తీసుకుపోతున్నారు. "సైసై మా జార్జిరెడ్డి సైరా మా జార్జిరెడ్డి" పాటను యూనివర్శిటీలో మారుమ్రోగిస్తూనే ఉన్నారన్నారు . "విద్యార్థుల రక్తము చిందని పోరే లేదని విద్యార్థుల త్యాగము రాయని చరితే లేదని" పిడికిలి బిగించి, అమరుల అడుగులలో అడుగేసి, నడవమని అరుణోదయ కళాకారులు తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో హింసకు గురవుతారో, పేదరికంతో బాధపడతారో వారితో మమేకమై వారిలో కసి రగిలిస్తూ, పాటలురాసి పాడుతారు.పి ఓ డబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి టీ ఝాన్సీ మాట్లాడుతూ,నేడు సినిమాల పిచ్చిని, మద్యం మత్తును ప్రజల నరనరాలలో ఎక్కించి, టీవీల ముందు, టచ్ ఫోన్లకు కట్టి పడేస్తారన్నారు . అందులో మంచికంటే చెడే ఎక్కువ ప్రభావితం చేసి, వెర్రివాళ్ళుగా, పిచ్చివాళ్ళుగా, స్త్రీలను సెక్స్ సింబల్గా భావిస్తూ, వేధిస్తూ, అత్యాచారాలు, హత్యలు చేస్తున్నారన్నారు . జీవితమే బూతుమయంగా మారుస్తున్నారన్నారు సి ఎల్ సి జిల్లా సహాయ కార్యదర్శి డి శిరీషా మాట్లాడుతూ శ్రమ సంస్కృతిని పాతరేసి, బూతు సంస్కృతిని వంట బట్టిస్తున్నారన్నారు . ఆహారం కంటే,



విషాహారాలను కోరుకుంటున్నారన్నారు . జీర్ణించుకుంటున్నారు.పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వి వెంకటేష్ మాట్లాడుతూ,నేడు కళాకారులను పాలకుల తప్పుడు పాలసీలను కీర్తించే పనిముట్లుగా వాడుకుంటున్నారు. వారికి ఆశలు గొల్పి, ప్రజల వైపు చూడకుండా, ప్రజా సంస్కృతిని పెంపొందించే పనిలో లేకుండా తొక్కేసినారన్నారు . వారికి అవమానాలు, అవహేళనలు తప్ప గౌరవ మర్యాదలు లేకుండా చేశారన్నారు . కళాకారులకు ప్రజలకు మధ్య విభజన రేఖను గీశారన్నారు . ప్రజల తరపున ఎవరున్నారనేది ప్రశ్నగా మిగిలిందన్నారు.పి ఓ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో అరుణోదయ సుబ్బారావుగా, ప్రజలలో గుర్తింపును కలిగినాడన్నారు . తన మార్గంలో అద్దంకి దాసు, పేరాల రాములు, దారా రవిందర్,ఉసిల్ల వెంకన్న మాణిక్యారం ఖాసీం, కాంపాటి చంద్రం, కోడి శ్రీరాములు ప్రజల తరపున గజ్జగట్టి, గొంగడి భుజానవేసుకుని, డప్పు, జమిడిక చంకనేసుకొని ప్రజలను చైతన్య పరచినారన్నారు . వారు నేడు అమరులై మనముందు కదలాడుతున్నారన్నారు.పార్టీ మండల కార్యదర్శి ఎల దండి బాబు మాట్లాడుతూ,ఈ 50 ఏండ్ల అరుణోదయ ప్రస్థానంలో అడ్డంకులను, కష్టనష్టాలను అధిగమించుదామన్నారు . ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలబడదామన్నారు. ఈ సభలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు అభ్యు ధయ ప్రత్యామ్నాయ సంస్కృతి పరమైన ఆటపాట మాట ధూమ్ ధాం కార్యక్రమం నిర్వహించారు. అవి ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు ఆరేంపల వెంకన్న, టి యు సి ఐ కార్మిక నాయకులు కుదురుపాక దర్గయ్య, అరుణోదయ సీనియర్ కళాకారులు నామ వీరభద్రం రాచ్చబంటి రవి, కత్తుల మల్లయ్య, వేణుబాబు, టి యు సి ఐ నాయకులు బండారు భద్రయ్య పిఓడబ్ల్యు వైరా డివిజన్ ప్రెసిడెంట్ బోదుగులాలమ్మ, ఎలదండి సుభద్ర బండార రమణ, కళాకారుడు తేలపుట్ల వెంకట్, ప్రముఖ వైద్యులు కుదురుపాక వెంకటేశ్వరావు ఇట్లు,టీ యోగానందం, అధ్యక్షులు కార్యదర్శి, గడ్డం లక్ష్మణ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

### ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సిరిమల్లె రాజు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

**కరీంనగర్ జనవరి 01**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ కేంద్రంలో గల స్వాగత్ బార్ అండ్ రెస్టారెంట్ అధినేత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సిరిమల్లె రాజు హుజురాబాద్ ప్రాంత ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు..



## నూతన సంవత్సర వేడుకల్లో 40 టీములతో ఎక్సైజ్ దాడులు

### ఇద్దరికీ డ్రగ్స్ పాజిటివ్. రెండు చోట్ల గంజాయి పట్టివేత.

**హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జరిగిన సంబరాల్లో డ్రగ్స్ గంజాయి వినియోగంపై ఎక్సైజ్ శాఖ 40 ప్రత్యేక బృందాలతో మంగళవారం రాత్రి తొమ్మిది గంటల నుంచి బుధవారం తెల్లవారుజామున రెండు గంటల వరకు జరిగిన దాడుల్లో నాలుగు కేసులు నమోదు చేశారు. రెండు చోట్ల గంజాయి పట్టుకోవడంతో పాటు ఒక పబ్బు పరిసర ప్రాంతాల్లో ఇద్దరు డ్రగ్స్ పాజిటివ్ ఇద్దరికీ వచ్చింది. 40 టీంలు దాడుల నిర్వహణలో గంట గంటకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి తో పాటు 17 మంది అధికారులు పర్యవేక్షించారు. రెండు చోట్ల 313 గ్రాముల గంజాయి,3.313 గ్రాముల గంజాయి పట్టుబడింది. నూతన సంవత్సర సంబరాల్లో సందర్భంగా 40 టీములు ఎంతో శ్రమకోర్చి నిర్వహించిన దాడుల పట్ల అందరినీ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలా సన్ రెడ్డి అభినందించారు.







## గణేష్ గడ్డ సిద్ధి వినాయకుడిని దర్శించుకున్న

### ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:-**

నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆర్థిక అభ్యున్నతి సాధించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభిలాశించారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నరసింహా రెడ్డి, వెంకన్న, ఆలయ ఈవో లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ రూరల్ డివిజన్ నూతన ఏసీపీ గా ఏ.ఎస్.పి. శుభం ప్రకాష్. ఐపీఎస్, బాధ్యతల స్వీకరణ.

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

కరీంనగర్ కమిషనరేట్ లోని రూరల్ డివిజన్ ఏసీపీ గా, ఏ.ఎస్.పి. శుభం ప్రకాష్. ఐపీఎస్. బుధవారంనాడు బాధ్యతలు స్వీకరించారు. మహారాష్ట్ర, వార్ధ జిల్లా కి చెందిన శు భం ప్రకాష్ ఐ.ఐ.టి. ఖరగ్ పూర్ నుండి కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఇంజనీరింగ్ పట్టా పొందారు. 2022 బ్యాచ్ తెలంగాణ క్యాడర్ ఐపీఎస్ గా ఎంపికయ్యారు. ప్రస్తుతం గ్రేహౌండ్స్ నందు అస్సాల్ట్ కమాండర్ గా విధులు నిర్వహించిన ఆయన గడిచిన సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఐపీఎస్ లకు కేటాయించిన పోస్టింగుల్లో కరీంనగర్ రూరల్ ఏసీపీ గా కేటాయించబడ్డారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఏ.ఎస్.పి., కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని ఎస్ .హెచ్ . ఓ. లు మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్లతో సమావేశమయ్యారు. పరిధిలో జరిగే నేరాలపై చర్చించారు.



## మహారాష్ట్ర నుండి అక్రమంగా తరలిస్తున్న 1800 దేశీదారు బాటిల్స్ పట్టివేత

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, జనవరి : 01**

రెబ్బెన : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ లో నిర్వహించిన వాహనాల తనిఖీ లో 1800 ల దేశి దారు 90 యం ఎల్ బాటిల్ లను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర నుంచి అక్రమంగా కారులో తరలిస్తున్న దేశిదారును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, మహారాష్ట్ర నుండి కాగజ్ నగర్ పట్టణానికి కారులో తరలిస్తున్న రూ. 61,200/- విలువ గల 1800 ల దేశిదారు 90 యంఎల్ బాటిల్లను స్వాధీనం చేసుకొని, ఇద్దరు నిందితులను స్టేషన్కు తరలించినట్లు తెలిపారు.



## ఎంఎల్ఏ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

### యువజన కాంగ్రెస్ నాయకులు..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 1**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్ఏ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు యువజన కాంగ్రెస్ నాయకులు తెలపడం జరిగింది. అలాగే వారు ఎంఎల్ఏ కి చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర అనే ఒక నవల ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి శ్రీకాంత్, మానకొండూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్, మానకొండూర్ మండల ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన

### శంకర్పల్లి సాత ప్రవీణ్ కుమార్

**తెలుగు వెలుగు జనవరి 1**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్యే కాల యాదయ్య మరియు గోపాల్ రెడ్డి తదితరులు కలవడం జరిగింది



## మహిళలను రక్షణ కల్పించడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలం

### సిపిఐ మండల మహిళా శ్రామిక అనసూయయాదవ్

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సదాశివపేట దేశంలో రోజుకు మహిళలపై అత్యాచారాలు అత్యలు పెరిగిపోతున్నాయని వాటిని కట్టడి చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సిపిఐ మండల శ్రామిక మహిళా నాయకురాలు తెలిపారుబుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం పై విధంగా అన్నారు ఈ నూతన సంవత్సరంలోనైనా మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించి మహిళలకు వారికి 50% రిజర్వేషన్లు అమలు చేయాలని ఆమె ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఎన్ని చట్టాలు వచ్చిన మహిళలపై హత్యలు అత్యాచారాలు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఏ దేశంలోనైనా మహిళలను పూజింపబడతారో ఆ దేశం సుభిక్షంగా ఉంటుందని ఈ అంశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు ఇప్పటికే మహిళలు అన్ని రంగాల్లో వివక్ష గురవుతున్నారని అభద్రత భావంతో జీవిస్తున్నారు మహిళలు ఈ దేశంలో ఈ రాష్ట్రంలో స్వేచ్ఛగా జీవించాలంటే కామాంధులపై మహిళలను వేధించే వారిపై కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో సాధకలి బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ భక్తులకు న్యూ ఇయర్ గిఫ్ట్:

## ఏపీ సీఎం చంద్రబాబు నిర్ణయం

**భద్రాద్రి కొత్తగూడెం తెలుగు వెలుగు బ్యూరో**



తెలంగాణ భక్తులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన సంవత్సర కానుకగా మంచి వార్త చెప్పారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు తదితర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక విఐపి దర్శన సౌకర్యం కల్పించాలని తితిదే (తిరుమల తిరుపతి దేవస్థానం) పాలక మండలి నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయానికి అనుగుణంగా, తెలంగాణలోని ప్రజా ప్రతినిధులు తమ అధికారిక లెటర్‌ప్యాడ్‌పై వ్రాసి పంపిస్తే, వారికి తిరుమలలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉంటాయి. ఇది భక్తుల కోసం ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయం. ఈ నిర్ణయం ద్వారా తెలంగాణ ప్రజాప్రతినిధులు మరింత సులభంగా స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం పొందతారు. ఇది రెండు రాష్ట్రాల మధ్య సఖ్యతను పెంపొందించడానికి తోడ్పడుతుంది. ఈ నిర్ణయం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, నూతన సంవత్సరంలో స్వామి వారిని దర్శించుకోవాలని ఆశించే భక్తులకు ఇది గొప్ప శుభవార్తగా నిలుస్తుంది. ముద్రగడ వంశీ ప్రత్యేక ధన్యవాదాలు: ఇల్లందు నియోజకవర్గంలో చంద్రబాబుకు ప్రశంసలు ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్రగడ వంశీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న తాజా నిర్ణయాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల కోసం తిరుమలలో విఐపి దర్శన సౌకర్యం కల్పించే నిర్ణయాన్ని ఆయన హర్షిస్తూ, దీనిని భక్తుల కోసం తీసుకున్న గొప్ప చర్యగా అభివర్ణించారు. ముద్రగడ వంశీ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, రెండు రాష్ట్రాల మధ్య సఖ్యతకు మద్దతు ఇస్తూ ఈ విధానాన్ని అమలు చేయడం గొప్ప విజన్ అని కొనియాడారు. ఇలాంటి నిర్ణయాలు భక్తుల సౌలభ్యానికి ఉపయోగపడటమే కాక, దేవాలయ పరిపాలనకు కొత్త దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గంలోని ప్రజలకు చంద్రబాబు నాయుడు పాలన పై గర్వం కలిగించడానికి ముద్రగడ వంశీ పిలుపునిచ్చారు. తన నియోజకవర్గ ప్రజల తరపున కూడా చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ అయ్యప్ప అభిషేకము

## 29 వ ఇరుముడి మహా పడిపూజ కార్యక్రమం

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిది సదాశివపేట)**

పట్టణంలో జనవరి ఒకటో తేదీ బుధవారం నాడు వైస్ చైర్మన్ చింత గోపాల్ అయ్యప్ప గురు స్వామి గారి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప అభిషేకము 29 వ ఇరుముడి మహా పడిపూజ కార్యక్రమం వందల మంది అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మరియు వేల సంఖ్యలో సదాశివపేట పట్టణ పరిసర ప్రాంతాల నుండి భక్తులు శ్రీ అయ్యప్ప మహా పడిపూజ లో పాల్గొని ఆ దేవాది దేవుడి అయ్యప్ప ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో భజన పాటలు తిలకిస్తూ ఆడుతూ పాడుతూ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది, అంతేకాకుండా ఈ మహా పడిపూజ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు గారు మరియు ప్రస్తుత ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు వచ్చి ఆ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని తిలకించి అయ్యప్ప స్వాముల ఆశీస్సులు తీసుకోవడం జరిగింది, హరీష్ రావు గారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమానికి వచ్చినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉందని భక్తి ఉంటే ముక్తి ఉంటుందని ఆయన చెప్పడం జరిగింది ఎక్కడలేని విధంగా చింతా గోపాల్ అయ్యప్ప స్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా చేయించినారు అని వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి వైస్ చైర్మన్ చింత గోపాల్ స్వామి అశోక్ గౌడ్ స్వామి ప్రకాశ్ స్వామి మరియు అయ్యప్ప గురు స్వాములు పాల్గొనడం జరిగింది



## శ్రీ సాంబశివ స్వామి మందిరాన్ని దర్శించుకున్న

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 01**

నారాయణఖేడ్ నియోజకవర్గం మనుర్ మండల పరిధిలోని బొరంచ గ్రామం లో ప్రసిద్ధి చెందిన దేవాలయం శ్రీ సాంబశివ దేవాలయానికి ప్రతి నూతన సంవత్సర మొదటి రోజున ఉత్సవాలలో భాగంగా ఈరోజు శ్రీ సాంబశివ స్వామి వారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు బోజీ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, బ్రహ్మానంద రెడ్డి మాజీ సర్పంచ్ మల్లయ్య పండరి నర్సింలు,విష్ణు వర్ధన్ రెడ్డి,సంజీవ రెడ్డి,వెంకటేష్,యాదయ్య,నవీన్,తదితరులు మరియు భక్తులు పాల్గొన్నారు





# ఆపద్బాంధవుడు శీనన్న..

# అన్నా అంటే నేనున్నానంటాడు..

ప్రజాసేవపైనే ధ్యాసంతా..

వారి సంక్షేమమే లక్ష్యం..

ప్రజలతో నిత్యం మమేకం..

చిన్నప్పటి నుంచి కష్టపడి ఎదిగి ..

ప్రజలకు బాసటగా నిలిచి..

కష్టసుఖాల్లో ఎల్లవేళలా అండగా

తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు..

నేడు జన్మదినం..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

**కరీంనగర్ జనవరి 01**



చిన్నప్పట్నుంచి ఎంతో కష్టపడ్డాడు. అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. ఉప సర్పంచ్ స్థాయి నుంచి వైస్ ఎంపీపీ వరకు పదవులుబ్అలంకరించాడు. దాదాపు 25 సంవత్సరాలుగా ప్రజాసేవలో తరిస్తున్నాడు. అత్యుత్తమ సేవలతో ప్రజల్లో మంచి గుర్తింపు సాధించాడు. కష్టమంటే ఏంటో తెలిసిన వ్యక్తి కాబట్టి ప్రజల కష్టసుఖాల్లో నిత్యం పాలుపంచుకుంటున్నాడు. ఎవరికీ ఏ ఆపద వచ్చినా ముందుంటాడు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాడు. ఆపద్బాంధ వుడు.. పేదల సమస్యలు తన ఇంటి సమస్యలుగా భావిస్తాడు అర్ధరాత్రి అయినా.. అపరాత్రైనా ఆపదొచ్చి ఎవరైనా వెళ్తే నేనున్నానంటాడు.. ధైర్యం చెబుతాడు.. నీకేం కాదులే నేను చూసుకుంటానని భరోసా నింపుతాడు.. ఎల్లవేళలా అండగా ఉంటాడు.. పేదలకు ఆర్థికంగా సాయం చేయడంలో ముందుంటాడు. ప్రజాసేవేయే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. ఆపదలో ఉన్న వారికి ముందుగా గుర్తొచ్చేది ఆ నేతే. ఆయన దగ్గరకు వెళ్తే తమకు న్యాయం జరుగుతుందనే ప్రజలకు భరోసా.. ఏలాంటి సంకోచం లేకుండా మొహమాటం లేకుండా ప్రజలు నేరుగా వెళ్లి సాధకబాధకాలు చెబుతుంటారు. వాటిని సావధానంగా వింటూ వాటి పరిష్కారానికి మార్గాలు అన్వేషిస్తాడు. దీంతో తిమ్మాపూర్ మండలంలో ప్రజల మన్ననలు పొందుతూ మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయనే నుస్తులాపూర్ గ్రామానికి చెందిన తిమ్మాపూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు.. బుధవారం శ్రీనివాస్ రావు జన్మదినం.

**దశాబ్దాలుగా ప్రజాసేవలో..**

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామానికి చెందిన తుమ్మనపల్లి శ్రీనివాసరావు దాదాపు 25 సంవత్సరాలుగా ప్రజాసేవలో నిమగ్నమయ్యారు. ప్రజాసేవయే లక్ష్యంగా ప్రజలే దేవుళ్ళుగా వారి సంక్షేమానికి నిరంతరం తోడ్పాటును అందిస్తున్నారు. నుస్తులాపూర్ గ్రామ ప్రజలతోపాటు తిమ్మాపూర్ మండల ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ఒక భరోసా నింపుతున్నాడు. పేదలు ఏ ఇబ్బందుల్లో ఉన్నా సమాచారం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళుతూ వారి సాధక బాధకాలు తెలుసుకుంటూ తోచిన సాయం అందిస్తున్నారు. ఇలా నుస్తులాపూర్ తో పాటు తిమ్మాపూర్ మండలంలో అనేకమందికి సాయం చేసిన నేతగా గుర్తింపు పొందారు. ప్రజలు ఏలాంటి ఇబ్బందుల్లో ఉన్నా తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించే మార్గాలు అన్వేషించి అండగా నిలుస్తున్నాడు. తన స్థాయిలో పరిష్కరించే వాటిని పరిష్కరిస్తూ పరిష్కారం కానీ వాటిని మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు, అధికారుల దృష్టికి తీసుకెళ్తూ వాటిని పరిష్కరిస్తున్నారు. తెల్లారి లేస్తే ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలతో నిత్యం మమేకమవుతూనే ఉంటాడు. ప్రజలను నిత్యం కలుస్తూనే ఉంటాడు. శు భకార్యాలతో పాటు ఇతరత్రా ఏ ఆపద వచ్చినా అక్కడ ప్రత్యక్షమవుతాడు. ప్రజలనుంచి ఎక్కడ పిలుపు వచ్చినా అక్కడ తప్పనిసరిగా ఆ కార్యక్రమాలకు హాజరవుతూ ఆశీర్వదిస్తుంటాడు.. ప్రజల్లో మంచి గుర్తింపు సాధించాడు. వారి మన్ననలు నిత్యం పొందుతూనే ఉంటున్నాడు.

**ఉప సర్పంచ్ స్థాయి నుంచి వైస్ ఎంపీపీ వరకు..**

తుమ్మనపల్లి శ్రీనివాసరావు గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అనేక పదవులు నిర్వర్తించారు. నుస్తులాపూర్ గ్రామానికి ఉపసర్పంచ్ గా పనిచేశారు. అప్పటి నుంచే రాజకీయ అరంగేట్రం ప్రారంభమైంది. ఉప సర్పంచ్ గా వ్యవహరించిన కాలంలోనే గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపారు. ప్రజల సాధకబాధకాల్లో నిత్యం తోడుగా ఉండేవారు. అప్పట్నుంచి గ్రామంలో మంచి పేరు సంపాదించుకున్నారు. శీనన్న అంటే మంచి వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. నుస్తులాపూర్ గ్రామానికి ఉపసర్పంచ్ గా 2001 నుంచి 2006 వరకు పనిచేశారు. ఉప సర్పంచ్ గా పనిచేసిన కాలంలో సమస్యల పరిష్కారానికి ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడంతో ప్రజలు ఎంపీటీసీగా 2007 సంవత్సరంలో గెలిపించారు. అనంతరం తిమ్మాపూర్ మండల వైస్ ఎంపీపీ గా ఎన్నికయ్యారు. వైస్ ఎంపీపీ గా పనిచేసిన కాలంలో తుమ్మనపల్లి శ్రీనివాసరావు మండల స్థాయిలో అనేక సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేశారు. అప్పటి ప్రజాప్రతినిధులు అధికారుల సహకారంతో మండలం లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండలంలో తనకంటూ ప్రత్యేకమైన మార్కు చూపించారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేశారని అనే పేరును సంపాదించుకున్నారు. శ్రీనివాస్ రావు 2012 సంవత్సరంలో నుస్తులాపూర్ గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికయ్యారు. గ్రామానికి శ్రీనివాసరావు సర్పంచ్ అయితే బాగుంటుందని ఆలోచనతో ప్రజలు గెలిపించుకున్నారు. వారు అనుకున్నట్టే గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. నుస్తులాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. ప్రజల్లో ఒక మంచి నేతగా.. అభివృద్ధి ప్రదాతగా పేరు సంపాదించు కున్నారు. గ్రామంలో సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ఏ ఆపద వచ్చినా భరోసా నింపారు అండగా నిలిచారు శీనన్న. రాబోయే రోజుల్లో కూడా ప్రజల ఆశీస్సులతో శ్రీనివాసరావు తిమ్మాపూర్ మండలంలో ఉన్నతమైన పదవి పొందాలని ఆశిద్దాం. శీనన్న ఆశయం నెరవేరాలని కోరుకుందాం. ప్రజలకు మరింత అండగా నిలవాలని కోరుకుందాం. పేదలకు అన్ని విధాల సహకరించేలా ఆశీర్వదిద్దాం.. శీనన్న లక్ష్యం నెరవేరాలి.. ఆల్ ది బెస్ట్ శీనన్న.. (తుమ్మనపల్లి శ్రీనివాసరావు)..

## పడుకున్న వ్యక్తిపై నుంచి వెళ్లిన పొట్టు లారీ వ్యక్తి మృతి

### న్యాయం చేయాలని పరిశ్రమ ఎదుట గ్రామస్తుల ఆందోళన

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర జనవరి 1:**



రోడ్డు పక్కన పడుకున్న వ్యక్తిపై నుంచి పొట్టు లారీ వెళ్లడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మల్కాపూర్ గ్రామ శివారులోని ఓ పరిశ్రమకు సమీపంలో మంగళవారం రాత్రి జరిగింది. మల్కాపూర్ గ్రామానికి చెందిన నీరుడి కృష్ణ (27) మంగళవారం రాత్రి మల్కాపూర్ సమీపంలోని హెచ్. పి పెట్రోల్ పంపు వద్ద సంగారెడ్డి - నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కన పడుకున్నాడు. అది గమనించలేని పొట్టు లారీ డ్రైవర్ పడుకున్న వ్యక్తిని గమనించక, లారీ నడపడంతో కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు అటు ఇటు వెతుకుచుండగా బుధవారం ఉదయం హెచ్ పి పెట్రోల్ పంపు సమీపంలో మృతి చెంది ఉన్నాడు. అక్కడ సమీపంలోని సీసీ ఫుటేజీ ఆధారంగా ప్రమాదానికి కారణమైన పొట్టు లారీని గుర్తించారు. మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు హ త్నూర ఎస్ఐ సుభాష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని శవ పంచినామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కుటుంబీకులు సమీపంలోని సువర్ణదుర్గ పరిశ్రమ ఎదుట బయటనుంచి ఆందోళనకు దిగారు.

## బి.ఆర్.ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన స్థానికులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శ్రీ సత్యసాయి %వా%సేవాసంస్థలు, భాగ్యనగర్ సమితి సభ్యులు శేర్లింగంపల్లి నియోజకవర్గానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావును మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ వాసుదేవారెడ్డి, రామకృష్ణ, శ్రీకాంత్, నారాయణ, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## పాపిరెడ్డి నగర్ ఆలయ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శబరిమలకు తరలి వెళ్లిన అయ్యప్ప స్వాములు సివిల్ స్వాములు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ ఆలయ చైర్మన్ గడ్డం రాజేశ్వరి రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు సివిల్ స్వాములు పెద్ద సంఖ్యలో శబరిమలైకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 41 రోజుల పాటు స్వాములకు ఎలాంటి లోటు లేకుండా బిక్ష కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయం అని వారిని కొనియాడారు. శబరిమలై బయలుదేరిన వారిలో చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డితో పాటు ఆలయ ప్రధాన కార్యదర్శి దొడ్ల రామిరెడ్డి,శ్యామల నర్సిరెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,మురళీ,శరత్ రెడ్డి,నగేష్,కర్ల తిరుపతి రెడ్డి,బుగ్గయ్య,రాజనర్సింహ రెడ్డి,అప్పల నాయుడు,దామోదర్ రెడ్డి,ధర్మా రెడ్డి, దుర్గా రెడ్డి,శ్రీనివాస్, రఘుమా రెడ్డి,సాయి,శివయ్య,సత్యనారాయణ మరియు ఇతర స్వాములు సివిల్ స్వాములు ఉన్నారు.



## పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

వివేకానందు నగర్ డివిజన్లోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి బుధవారం పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీని వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సందర్భముగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరము లో మన కాలనీవాసులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అదేవిధంగా అష్ట ఐశ్వర్యాలు తో ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని కోరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి ఆర్ రామచంద్రరావు జి ప్రసాద్, ఎస్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ , ఏక్ నాథ్, జి రాఘవేందర్ ,ప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సరం ప్రజల జీవితాలలో సుఖ సంతోషాలు నింపాలి

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ తెలుగు వెలుగు న్యూస్**

నూతన సంవత్సర (2025) వేడుకలు బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాలలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగించాలని రాబోవు కాలంలో పార్టీ శ్రేణులందరికి మంచి జరగాలని కోరుకుంటూ కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు పలువురు నాయకులు నిరంజన్ రెడ్డి కి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.లక్ష్మయ్య,వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్,మాణిక్యం, బండారు.కృష్ణ, గంధం. పరంజ్యోతి, నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, జత్రు నాయక్, నీల స్వామి, మాధవ్ రెడ్డి, నరేష్, ద్యానియల్,సూర్యవంశపు.గిరి,విశ్వనాథం,పి.సురేష్ జోహెబ్ హుస్సేన్,చిట్యాల. రాము,జె.శ్రీను, ముద్దు సార్, వజ్రాల. రమేష్,తోట. శ్రీను,, శివ,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష

**హైదరాబాద్,జనవరి1తెలుగు వెలుగు:**

టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు 2024. అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.



# మిడ్జిల్ మండల కేంద్రంలో దుర్ఘటన

## ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో మహిళ సజీవ దహనం

**మహబూబ్‌నగర్,జనవరి1తెలుగు వెలుగు:**

ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో ఓ మహిళ సజీవ దహనమైన సంఘటన కలకలం రేపింది. మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండల కేంద్రంలో ఘటన చోటుచేసుకుంది. బుధవారం తెల్లవారుజామున కొత్త సంవత్సరం రోజునే ఈ ఘటన జరగడంతో ఆ ఇంట్లో తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన తుప్పుడ యాదమ్మ (55) కూతురు నాగమ్మతో కలిసి గత కొంతకాలంగా రేకుల ఇంట్లోనే నివాసం ఉంటోంది. నాగమ్మకు ఆరోగ్యం బాగలేక గత రెండు రోజులుగా పక్కనే ఉన్న తమ్ముడు తిరుపతయ్య ఇంట్లో ఉంది. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న యాదమ్మ మంగళవారం అర్ధరాత్రి దాటాక రేకుల షెడ్డులోని స్విచ్ బోర్డులో షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు దుప్పట్లకు అంటుకుని ఇంట్లో విపరీతంగా మంటలు చెలరేగాయి. గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న యాదమ్మ నిద్రలో తప్పించుకోలేక ఆ మంటల్లో సజీవదహనమైంది. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు ఇంటి నుండి పొగలు రావడం చూసిన చుట్టుపక్కలవారు యాదమ్మ కొడుకు తిరుపతయ్యకు సమాచారం ఇవ్వగా మంటలను ఆర్పి చూసేసరికి అప్పటికే తల్లి పూర్తిగా కాలిపోయి ఉంది. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# పార్టీలకు అతీతంగా బీసీలు తరలి రావాలి.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 01**

స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు సాధనకై బీసీ మహాసభ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జనవరి మూడో తేదీన జరగనున్నఈ సభకు పార్టీలకతీతంగా బీసీలు కదలి రావాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ సంఘంబాధ్యులుసాయి కృష్ణ పిలుపునిచ్చారు. హుజరాబాద్ పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ మహాసభ పోస్టర్లు రిలీజ్ చేశారు ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ వెళ్ళినట్లయితే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలుగా మేము ఊరుకునేది లేదు హెచ్చరించారు. బీసీలుగా మేము సమగ్ర కులగణన సర్వే ప్రకారం మేము 60% ఉన్నందున స్థానిక సంస్థల్లో బీసీలమైన మేము అన్యాయానికి గురవుతున్నందున కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీని అమలుపరచాలని బీసీ మహాసభ నిర్వహిస్తున్నాము తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుపరచలేని పక్షంలో బీసీ మహాసభ ద్వారా జాగృతమై కాంగ్రెస్ పార్టీ పై బీసీలందరం ఏకమై బీసీ ల యుద్ధం ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా బాధ్యులు తులసి లక్ష్మణమూర్తి, చిలుక మారి శ్రీనివాస్, గడ్డం రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# గౌరక్క ప్రసన్న దశ దిన కర్మ సందర్భంగా నివాళులు అర్పించిన

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి జనవరి 1 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ శివన్న సతీమణి కీర్తిశేషులు గౌరక్క ప్రసన్న దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి గృహంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.మాజీ మంత్రి వెంట సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరావు, రఘువర్ధన్ రెడ్డి జిల్లా గొర్ల కాపారుల సంఘం అధ్యక్షులు కురుమూర్తి,వనపర్తి మండల అధ్యక్షులు కె మాణిక్యం శేఖర్ నాయక్ ధర్మ నాయక్, జాత్రు నాయక్, నాయకులు మాధవరెడ్డి, నరేష్, శంఖర్ నాయక్, సంపత్ కుమార్ రెడ్డి, చిట్యాల రాము, కారణాకర్, రాంచందర్, మనీష్, గ్రామాధ్యక్షులు వెంకటేష్, గోవిందా రాజు, నక్క రాములు, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.





# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న

## నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 1 తెలుగు వెలుగు :**

బుధవారం ఉదయం నియోజకవర్గ నాయకులతో కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు వారితోపాటు ధారూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, మండల రైతుబంధు మాజీ అధ్యక్షులు వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ శరణరెడ్డి, మాజీ సర్పంచులు పరమేష్, యాదగిరి, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, నాయకులు లక్ష్మణ్, మోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఆశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి లక్ష్మిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## ఇల్లందు కాంగ్రెస్ పార్టీ వైస్ ఎంపీపీ మండల రాము, బోళ్ల సూర్యం, మడుగు సాంబమూర్తి

**భద్రాద్రి కొత్తగూడెం తెలుగు వెలుగు..**

ఇల్లందు: ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి లక్ష్మిని ఇల్లందు కాంగ్రెస్ పార్టీ వైస్ ఎంపీపీ మండల రాము, బోళ్ల సూర్యం, మడుగు సాంబమూర్తి కలిసి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా, వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, రాబోయే సంవత్సరంలో ప్రజల సంక్షేమానికి మరింత కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో జరిగింది.నాయకులు, మండలంలోని ప్రజల సమస్యలపై దృష్టి సారించి, గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత మెరుగుపరచడం ఇల్లందు నియోజకవర్గంలో ప్రతి మారుమూల పల్లెల్లోనూ అట్టడుగు స్థాయి వరకు ప్రభుత్వ పథకాలు లబ్ధిదారుని అందే విధంగా కృషి చేయాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో ఆదేర్ల రవి ,సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఈ కొత్త సంవత్సరం సరికొత్త ఉత్సాహాన్ని నింపాలి...

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

నియోజకవర్గ ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల నీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలియజేశారు. మరియు నూతన సంవత్సరం పురస్కరించుకొని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంని వారి నివాసంలో కూకట్ పల్లి నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ జరిగిపోయిన సంవత్సరంలో ఏం చేశామని సమీక్షించుకుని, గెలుపోటములని, మానావమానాలని, బేరీజు వేసుకుని, తమ లక్ష్యాలని, లక్షసాధన మార్గాలని నిర్ధారించుకుని, పనికి రానివాటిని పక్కకి పెట్టి, అవసరమైన వాటిని చేపట్టానికి నిర్ణయించుకోవలసిన సమయం ఇది అనిఅన్నారు. నూతన సంవత్సరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంత సుఖ సంతోషాలతో ఉండాలని పార్టీ పటిష్టతకు మరింత పాటు పడాలని సూచించారు. ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తురారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, కుక్కల రమేష్, మేకల రమేష్, మహేష్ యాదవ్, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రమాదేవి, సంధ్య, రాష్ట్ర మహిళా నాయకురాళ్లు జ్యోతి, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు విజయలక్ష్మి, జ్యోతి, కృష్ణవేణి, జోజోమ్మ, రజిత, భారతమ్మ, సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, అక్తర్, సుంకన్న, ప్రకాష్ ముదిరాజ్, శేఖర్ గజానంద్, మాదిరి శ్రీను, బందీగా బాలనరసింహ, నరేష్, సలీం, జెల్ల శివ, తరుణ్ గౌడ్, అరుణ్ గౌడ్, అరుణ్ పిళ్ళై, షాహెన్న తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# బోరంచ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నా

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 01**

నారాయణఖేడ్ నియోజకవర్గం మనుర్ మండల పరిధిలోని ప్రసిద్ది చెందిన పుణ్యక్షేత్రం అయిన బోరంచ నల్ల పోచమ్మ అమ్మవారిని బుధవారం రోజున నూతన సంవత్సరమును పురస్కరించుకొని ఈ నూతన సంవత్సరంలో నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని వెడుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు భోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీకాంత్ రెడ్డి, నాగిరెడ్డి, సంతోష్ రెడ్డి, వెంకటేష్, పండరి, తదితరులు పాల్గొన్నారు





# ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి 1తెలుగు వెలుగు:**

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఎక్స్ లో పోస్టు చేశారు. ఈ సంవత్సరం కొత్త అవకాశాలు, విజయాలు, అంతులేని ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. 'హ్యాపీ 2025! ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు, విజయాలు మరియు అంతులేని ఆనందం తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, శ్రేయస్సుతో ఆశీర్వదించబడాలి' అని ఆయన ఎక్స్ లో పేర్కొన్నారు.



# ప్రజలకు సీఎం, డిప్యూటి సీఎం శుభాకాంక్షలు

## ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్ష

**అమరావతి,జనవరి 1తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో ఏపీ ప్రజలు అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ నూతన ఏడాది అన్నం పెట్టే అన్నదాతల జీవితంలో సుఖ సంతోషాలు తీసుకురావాలని కోరారు. ఈ మేరకు ప్రతిఒక్కరు ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు.'రాష్ట్ర ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. రాష్ట్ర ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు రాష్ట్ర పునర్ నిర్మాణానికి అంకితం కావాలని కోరుకుంటూ అందరికి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు' అని సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. ప్రజలందరికీ ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు అని జనసేన పార్టీ పేర్కొంది. 'అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ నూతన ఏడాది ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలు, ఆనందాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నా. గడచిన ఏడాదిలో రాష్ట్ర ప్రజలు విధ్వంస, నియంతృత్వ పాలనను తరిమికొట్టి ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోంది. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళున్నాం. ఎన్నో ఆశలు, ఆనందాలు, సంతోషాలను మోసుకువస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.. తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు' అని మంత్రి నారా లోకేశ్ ట్వీటారు.



# సమస్యలపరిష్కారం కోసం వస్తారు

## ఓట్లు మాత్రం వేయడం లేదు

## నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ ఠాక్రే

**ముంబై,జనవరి 1తెలుగు వెలుగు:**

ప్రజలు సమస్యలు వచ్చినప్పుడు పరిష్కారంకోసం తమ పార్టీ వైపు చూస్తారని, ఎన్నికల్లో ఓటింగ్ సమయంలో మాత్రం విస్మరిస్తున్నారని మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ ఠాక్రే అన్నారు. మహారాష్ట్ర ప్రజలకు వరుస ట్వీట్లలో ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. ముంబైలో గత 25 ఏళ్లుగా మార్పులు వచ్చినప్పటికీ ఇప్పటికీ ఉద్యోగావకాశాలు లేవనే అభద్రతా భావంతో ప్రజలు ఉన్నారని రాజ్ ఠాక్రే చెప్పారు. యువకులకు చేసేందుకు పని లేదని, ఇదే సమయంలో రాష్ట్రం బయట నుంచి వచ్చిన వారికి ఉద్యోగావకావశాలు లభిస్తున్నాయని అన్నారు. కార్మికుల నుంచి రైతులు, పేదల వరకు చుక్కలనంటుతున్న ధరలతో కుదేలవుతున్నారని అన్నారు. ఇలాంటి సందర్భాల్లోనూ, ఇతర సమస్యలు వచ్చినప్పుడు ప్రజలకు మహారాష్ట్ర నవనిర్మాణ సేవ గుర్తొస్తుందని, కానీ ఎన్నికల్లో ఓటింగ్ సమయంలో మాత్రం పార్టీని విస్మరిస్తున్నారని అన్నారు. ఊహాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఇప్పటికీ తాము విశ్లేషించు కుంటున్నామని, త్వరలోనే పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశర చేస్తామని చెప్పారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 125 మంది అభ్యర్థులను ఎంఎన్ఎస్ పోటీకి దింపింది. అయితే ఒక్క సీటు కూడా పార్టీ గెలుచుకోలేదు. 1.55 శాతం ఓటింగ్ షేర్ రాబట్టుకుంది. మహిం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాజ్ ఠాక్రే కుమారుడు అమిత్ తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ కేవలం మూడో స్థానంలో నిలిచాడు. ఎన్నికల ఫలితాలు నమ్మశక్యంగా లేవని రాజ్ ఠాక్రే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంఎన్ఎస్ 2009 అసెంబ్లీ ఎన్నికల్లో 13 సీట్లు గెలుచుకుంది. 2014, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఒక్కో స్థానం దక్కించుకుంది. ఈసారి ఖాతా కూడా తెరవలేదు.



# కూటమి ప్రభుత్వంతో భవిష్యత్‌పై భరోసా

## తప్పుచేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం

## 2024 చరిత్ర తిరగరాసిన సంవత్సరం

## అమరావతితో సినిమా రంగానికి మంచిరోజులు

## మీడియా ఇష్టాగోష్టిలో సిఎం చంద్రబాబు

**అమరావతి,జనవరి 1తెలుగు వెలుగు:**

ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై మంచి అభిప్రాయం ఉంది. ప్రజల ఆలోచనలు, అవసరాల మేరకు పాలనా విధానాలను మార్చుకుంటున్నాం. అధికారులు కూడా ప్రజల ఆకాంక్షల మేరకు పనితీరు మార్చుకోవాలని సిఎం చంద్రబాబు అన్నారు. 2024.. చరిత్ర తిరగరాసిన సంవత్సరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లు ప్రజలు పడిన ఇబ్బందులకు విముక్తి కలిగిందని, ఇదే సమయంలో మీడియా కూడా ఇబ్బంది పడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అందరికీ భవిష్యత్తుపై భరోసా వచ్చిందని పేర్కొన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కొందరు అధికారులు జగన్ మాటలు విని పనిచేశారని పేర్కొన్నారు. జగన్.. చివరకు అధికారులను కూడా గత ఐదేళ్లు బురద గుంతలో తోసేశారని విమర్శించారు.' ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సిలింగ్ ఇస్తున్నా. తప్పుడు పనులు చేయొద్దని వారిని పదేపదే హెచ్చరిస్తున్నా. సమాజానికి హానికరమైన వారిని మాత్రం వదిలేది లేదు. గతంలో రౌడీయిజం, మతకలహాలను అణచివేసినట్లే ఇప్పుడూ చేస్తాను. కొన్ని అంశాల్లో పార్టీ శ్రేణులు, నా అభిప్రాయాల్లో తేడా ఉంటోంది. కొందరు కార్యకర్తలు తమ అజెండాను నేను అమలు చేయాలని అనుకుంటున్నారు. జగన్ మాదిరిగా మేమూ తప్పులు చేస్తే ఎలా.. ప్రజలన్నీ గమనిస్తూనే ఉంటారు. నాకు నా ప్రజలే హైకమాండ్. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదు. గత విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు శ్రమిస్తున్నాం అన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభంతోనే.. ప్రత్యర్థులకు సరికొత్త వార్నింగ్ ఇచ్చారు. ఇక ఆట మొదలైందని.. ఎవరినీ వదిలిపెట్టబోనని స్పష్టమైన ప్రకటన చేశారు. బుధవారం నాడు మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు.. తాను జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే కొంతమందికి మిసరబుల్ ట్రీట్‌మెంట్ ఉంటుందని అన్నానని గుర్తు చేశారు. ఆ మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. అయితే, తాను రాజకీయ కక్ష తీర్చుకోబోనని.. తప్పు చేసిన వారిని మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. 1995 సీఎంను త్వరలో మీరే చూస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 'ఇక గేమ్ స్టార్ట్ అయ్యింది. సోషల్ మీడియా వ్యవహారంలో మీరు చూశారు కదా. మిగతా కేసులు కూడా అలానే డీల్ చేస్తాను. కేడర్ ఉద్దేశ్యం ఒకలాగా ఉంది. నా లక్ష్యం వేరుగా ఉంది. ఎందుకంటే.. నేను అందరి అభిప్రాయాలు తీసుకోవలి. అవతలి వాళ్లు చేసినట్లు నేను చేయను. చట్టం, న్యాయం ప్రకారం చేస్తాను. నేను ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు.' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'మా కేడర్, నాయకులు లేదా అధికారులు



ఎవరు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఇప్పటికే ఎమ్మెల్యేలను పిలిచి అందరితో మాట్లాడుతున్నాను. అందరినీ కరెక్ట్ చేస్తాను. అలాగే కలిసి ముందుకు వెళ్తాను. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ గెలిచేలా ఉండాలి. 2004 లో నన్ను ఎవరూ ఓడించలేరు. హైదరాబాద్‌ను ఎన్నడూ లేని విధంగా డెవలప్ చేశాను. కానీ, ప్రజలకు ఈ విషయాన్ని కమ్యూనికేట్ చేయలేకపోయాను. ఇప్పుడు ప్రజలకు చెప్పి మనం ముందుకు తీసుకెళ్లాలి.' సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. గతంలో మా పార్టీ నేతలను హతమార్చారు. జగన్ హయాంలో మా పార్టీ వాళ్ళు బాగా ఇబ్బంది పడ్డారు. అందరినీ మేము చాలావరకు సర్దుబాటు చేస్తున్నాము. అందరికీ పదవులు ఇవ్వలేం కదా. ఈ సారి జాగ్రత్తగా ఉన్నాము. అందరు అభిప్రాయాలు తీసుకుంటాను. నేను సభ్యత్వం, పదవులు పంపిణీ మీద అన్ని క్రాస్ చెక్ చేసుకుంటున్నాను. నా ఓన్ మెకానిజమ్ నాకు ఉంది. అందుకే ప్రతి విషయం క్రాస్ చేసుకుంటున్నాను. గంతలోలా నేను లేను. అన్ని విషయాలు నేను చూసుకుంటున్నాను.' అని సీఎం చంద్రబాబు తెలిపారు.దీపం, నాలుగు వేలు పెన్షన్ పథకాలను అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. 'కేంద్ర ప్రభుత్వానికి కూడా లిమిటేషన్స్ ఉంటాయి కదా. నేను ప్రజలను అభినందిస్తున్నాను. వాళ్లు ఇచ్చే సహకారం నేను మరువను. వాళ్లకు జరిగే దానిపై సంతృప్తి ఉంది. భవిష్యత్‌పై ఆశ ఉంది. వాళ్ల హోప్స్‌కి మేము రీచ్ కావాలి.' అని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రస్తుతం సినిమాలకు హైదరాబాద్ హబ్‌గా మారింది. తెదేపా ప్రభుత్వం కల్పించిన అవకాశాల కారణంగానే ఇదంతా సాధ్యమైంది. సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగింది. అమరావతి నిర్మాణం పూర్తయితే.. సినిమాలన్నీ ఇక ఏపీలోనే నిర్మించేందుకు అవకాశం ఉంటుంది. అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుంది' అని చంద్రబాబు తెలిపారు.

# జనసేన కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు

## కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**విజయనగరం,జనవరి 1తెలుగు వెలుగు:**

నూతన సంవత్సరం-2025లో జిల్లా ప్రజలంతా సుఖః సంతోషాలతో ఉండాలని జనసేన నాయకులు అవనాపు విక్రమ్, డాక్టర్ అవనాపు భావన దంపతులు ఆకాంక్షించారు. విజయనగరం బాలాజీ నగర్ లోని జనసేన కార్యాలయంలో బుధవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో అవనాపు విక్రమ్ భావన పాల్గొని కేక్ కట్ చేసి, వీర మహిళలు, జనసైనికులు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ మనం ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నప్పటికీ ఆరు నెలల క్రితమే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం ద్వారా నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయని అన్నారు. గత ఆరునెలలుగా అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కనులుగా చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అడుగులు ముందుకు వేస్తున్నారని అన్నారు. జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్ని జిల్లాలలో పర్యటన చేస్తామని, అక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రకటించడం 2025 వ నూతన సంవత్సరంలో శుభపరిణామమని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల్లో ఉండడం, అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు దూరంగా జరగడం కాదని, నాయకుడు నిత్యంలో ప్రజల్లో ఉండాలని పవన్ కళ్యాణ్ సంకల్పించడం గొప్ప అంశమని అన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పని చేయడం గొప్ప అవకాశమని, వీరమహిళలు, జనసైనికుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం ఆనందగా ఉందని అవనాపు విక్రమ్ అన్నారు. జిల్లాలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపిన డాక్టర్ అవనాపు భావన , ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్టాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్తున్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా అంతా కలసి కట్టుగా పనిచేసి, రాష్ట్రాభివృద్ధిలో బాగస్వాములు కావాలని భావన కోరారు. కార్యక్రమంలో వీర మహిళలు, జనసైనికులు, అవనాపు అభిమానులు పాల్గొని భావన విక్రమ్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# గంజాయి సరఫరాచేస్తున్న ఇద్దరి అరెస్ట్

## రైల్వే పోలీసుల వెల్లడి

**హైదరాబాద్,జనవరి 1తెలుగు వెలుగు**

:ఒడిశాలో కొనుగోలు చేసిన గంజాయిని సికింద్రాబాద్ మీదుగా మహారాష్ట్రకు రైలులో సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేయగా మరొకరు పరారీలో ఉన్నారని సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ జావీద్ తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జావీద్, రైల్వే పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్‌లు వివరాలను వెల్లడించారు. ఒడిశా(క్షటతిబరజీ)లోని గాజపాటి జిల్లా ఘుసాపాడ గ్రామానికి చెందిన సర్బన్ నాయక్ (29) ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహిస్తాడు. అదే గ్రామానికి చెందిన తఫాన్ బిషోయో (27)తో పాటు మానస్ ఒడిశాలో రూ. 1.22 లక్షల విలువ చేసే 4.9 కిలోల గంజాయి కోనుగోలు చేశారు. అక్కడినుంచి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలు(ఐనీనిజీసీ ఇలూసıబబ బిసజీతిని)లో సరఫరా చేస్తుండగా మంళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో బెర్తు కింద ఉన్న లగేజీలను పరిశీలించగా అందులో గంజాయి సరుకు ఉందని తెలుసుకున్న పోలీసులు ముందుగా సర్బన్ నాయక్, తఫాన్ బిషోయోలను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులను గమనించిన మానస్ అక్కడి నుంచి పారిపోయాడు. గంజారుని స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# నాని అనుచరుడు కాళీకి పది వరకు రిమాండ్

## వైద్య పరీక్షల అనంతరం నెల్లూరు జైలుకు తరలింపు

**గుడివాడ,జనవరి 1తెలుగు వెలుగు:**

మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు, కృష్ణా జిల్లా వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీకి న్యాయస్థానం రిమాండ్ విధించింది. గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం పోలీసులు ఆయన్ను గుడివాడ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చారు. ఈ నెల 10 వరకు కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది. ఆ తర్వాత నిందితుడు కాళీని పోలీసులు నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు. వైకాపా అధికారంలో ఉండగా గుడివాడ తెదేపా కార్యాలయం, ఆ పార్టీ నేత రావి వెంకటేశ్వరరావుపై దాడి కేసులో కాళీ కీలక సూత్రధారి. 2022 డిసెంబరు 25న రాత్రి.. కాళీ తన అనుచరులతో కలిసి తెదేపా కార్యాలయం, రావిపై పెట్రోల్ ప్యాకెట్లతో దాడి చేశాడు. ఈ సంఘటనపై రావి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేసినా నాటి అధికార పార్టీ ప్రోద్బలంతో నిందితులను అరెస్టు చేయలేదు. పైగా రావి వర్గీయులు, ఇతర తెదేపా నాయకులపై ఎదురు కేసులు నమోదు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సంఘటన వీడియోలను పోలీసులు పరిశీలించి హత్యాయత్నం సెక్షన్‌ను జోడించారు. ఈ క్రమంలో డిసెంబరు 4న పది మంది నిందితులను ఏకకాలంలో అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత మరో ముగ్గురిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ముఖ్య నిందితుడైన కాళీ.. అస్సాం రాష్ట్రంలో చేపల వ్యాపారం చేస్తున్నాడని గుర్తించి పక్కా ప్రణాళికతో మంగళవారం అదుపులోకి తీసుకుని గుడివాడకు తీసుకొచ్చారు. నేడు వైద్యపరీక్షల అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు.

# అమెరికాలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో విషాదం

## జనంపైకి దూసుకొచ్చన ట్రక్..పదిమంది మృతి

**వాషింగ్టన్,జనవరి 1తెలుగు వెలుగు:**

అమెరికాలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ లో విషాదం చోటు చేసుకుంది. అమెరికాలోని న్యూ ఓర్లియన్స్‌లో సెలబ్రేషన్స్ చేసుకుంటున్న జనంపైకి వేగంగా వచ్చిన ఓ మినీ ట్రక్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. 30 మంది గాయపడ్డారు. వేకువజామున 3.15 సమయంలో ఈ ప్రమాదం జరిగింది. న్యూ ఓర్లియన్స్?లోని బోర్బన్ స్ట్రీట్, ఇబర్ విల్లీ నైట్ లైఫ్ కల్చర్?కు ఫేమస్. న్యూ ఇయర్ కావడంతో ఈ ఏరియాలో క్రౌడ్ మరింత పెరిగింది. హై స్పీడ్?తో దూసుకొచ్చిన మినీ ట్రక్ ఆ జనంపైకి దూసుకెళ్లడంతో ఆ ప్రాంతమంతా ఆర్తనాదాలతో శోకసంద్రంలో మునిగిపోయింది.అంతేకాదు.. ఈ ప్రమాదానికి కారణమైన ఆ ట్రక్ డ్రైవర్ కాల్పులు జరిపినట్టు కూడా తెలిసింది. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ వాహనం కారు కాదని ట్రక్ అని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పోలీసు కార్లు, అంబులెన్స్?లతో ఆ ప్రాంతం కనిపించింది. ఈ ఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో వందలాది మంది న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేసుకుంటున్నట్లు అక్కడున్న వారు తెలిపారు. ఎమ్జర్గ÷న్సీ టీమ్స్ తక్షణమే స్పందించి ట్రాఫిక్ క్లియర్ చేశాయి.



# చరిత్రలో కేసీఆర్ నిలిచిపోతారు

## ఎవరి వల్ల కానిది కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమైంది

## మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం బాగు : మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,జనవరి 1తెలుగు వెలుగు:**

చరిత్రలో కేసీఆర్ ఎప్పటికీ నిలిచిపోతారని, ఎవరి వల్ల కానిది కేసీఆర్ వల్లే సాధ్యం అయిందని అది అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజున తెలంగాణ భవన్‌కు విచ్చేసి బీఆర్ఎస్ నాయకత్వం మొత్తం ఇక్కడ కొలువుదీరి బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది. మనందరం మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నది ఒక్కటే.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే ఒకే ఒక్క కోరితో గట్టిగా పని చేస్తున్నాం. కేసీఆర్ నాయకత్వంలో మన పార్టీ మరిన్ని విజయాలు నమోదు చేయాలని, ప్రజల ఆశీస్సులు పూర్తిస్థాయిలో తిరిగి పొందాలని, మనకు ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కొనే శక్తి ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని, మీ కుటుంబాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. కులమతాలకు అతీతంగా, ఎలాంటి



ఇబ్బంది లేకుండా ఈ దేశం, రాష్ట్రం ఎల్లవేళలా ప్రశాతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్‌కు గులాబీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహమూద్ అలీ, ఎర్రబెల్లి

# ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్

## 13న ఉన్నతస్థాయి బృందంతో వెళ్లనున్న సిఎం

## క్రీడా విశ్వవిద్యాలయ ఏర్పాటుపై పరిశీలన

**హైదరాబాద్,జనవరి 1తెలుగు వెలుగు:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 13వ తేదీన ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో క్రీడావిశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఆస్ట్రేలియాలోని క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పరిశీలించనున్నారు. సిఎంతో పాటు ప్రభుత్వ సలహాదారుడు జితేందర్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్ ఎండి సోనీ బాల, స్పోర్ట్ చైర్మన్ శివసేనా రెడ్డి వెళ్లనున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈనెల 13వ తేదీ రాత్రి ఆస్ట్రేలియా బయలుదేరి వెళతారు. 14, 15, 16, 17 నాలుగు రోజుల పాటు సిఎం బృందం పర్యటించనుంది. అక్కడ క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఈ బృందం పరిశీలించనుంది. తిరిగి ఈనెల 18వ తేదీన సింగపూర్‌కు ముఖ్యమంత్రి బృందం అక్కడ షాపింగ్ మాల్‌ను, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలించనుంది. అదే విధంగా సింగపూర్‌లో జరుగనున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం 19వ తేదీన సింగపూర్ నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లి అక్కడ 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పర్యటించనుంది.దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు 5 రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' 55వ వార్షిక సదస్సు జరగుతుంది. సిఎంతో పాటు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర ఉన్నతాధికారులు మూడు రోజులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. ప్రస్తుత పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడుల ను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ సదస్సులో 50కి పైగా దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలున్న రంగాలను చాటిచెప్పడం ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ సమావేశాల్లో 'తెలంగాణ పెవిలియన్' పేరుతో ప్రత్యేక పెట్టుబడుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# మన్మోహన్ స్మారక స్థలం ఎంపికపై కసరత్తు

## ప్రక్రియను ప్రారంభించిన కేంద్రం

**న్యూఢిల్లీ,జనవరి 1తెలుగు వెలుగు**

: మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం నిర్మించే పక్రియను కేంద్రం ప్రారంభించింది. రాజ్‌ఘాట్, రాష్ట్రీయ స్మృతి స్థల్‌తో పాటు కిసాన్ ఘాట్ సమీపంలో 1 నుంచి 1.5 ఎకరాల స్థలంలో స్మారక చిహ్నం కోసం ప్రతిపాదించినట్టు సమాచారం. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు ఈ ప్రాంతాలను ఇప్పటికే పరిశీలించారు. ఈ రెండు స్థలాల్లో ఒక స్థలాన్ని ఎంచుకోవాలని మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు అధికారులు సూచించినట్టు తెలుస్తోంది. కొత్త విధానం ప్రకారం, మెమోరియల్ కోసం స్థలాన్ని ట్రస్టుకు మాత్రమే కేటాయించాల్సి ఉంటుంది. ఆ కారణంగా ప్రాజెక్టు ప్రారంభించడానికి ముందు ట్రస్టు ఏర్పాటు కావాలి. ట్రస్టు ఏర్పాటయిన వెంటనే భూమి కేటాయింపు కోసం దరఖాస్తు చేసుకోవాలి. నిర్మాణం కోసం సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌తో ఎంఓయూపై సంతకం చేయాలి. కాగా, మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, సంజయ్ గాంధీ స్మారకాలు ఉన్న రాజ్‌ఘాట్‌కి సమీపంలో ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. మన్మోహన్ సింగ్ మరణానంతరం స్మారక చిహ్నం నిర్మాణంపై కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కూడా నడిచింది. స్మారక చిహ్నం కేటాయించే చోటులోనే అంత్యక్రియలు జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా, ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని బీజేపీ తిప్పికొట్టింది.

# పెనుబల్లి బిసి కాలనీలో దొంగల బీభత్సం

## పలు ఇళ్లల్లో చోరీకి పాల్పడ్డ దొంగలు

**ఖమ్మం,జనవరి 1తెలుగు వెలుగు:**

జిల్లాలోని పెనుబల్లి మండలం బిసి కాలనీలో దొంగలు మంగళవారం అర్ధరాత్రి బీభత్సం సృష్టించారు. జనసంచారం మధ్య జరిగిన ఈ దొంగతనం కలకలం రేపింది. వరుసగా మూడు ఇళ్ళలో చోరీకి పాల్పడిన దుండగులు 25 గ్రాముల బంగారం, 38 వేల రూపాయల నగదు, ఓ మొబైల్ ను అపహరించారు. ఈ సంఘటనతో కాలనీ వాసులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. దొంగతనం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరి కూడా లేకపోవడం దొంగలకు సులభంగా పని చేసింది. కాలనీలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో అర్ధరాత్రి చాలా మంది ప్రజలు బయట ఉండటంతో ఈ దొంగతనం జరిగినది. అయితే కేవలం కొద్దిసేపటికే విషయం బయటకు వెలుగు చూసింది. దొంగలు ఎటు పారిపోయారు అనేది అర్థంకాకపోవడంతో, కాలనీ వాసులు పోలీసులకు సమాచారమిచ్చారు. కాలనీ వాసులు సమాచారం అందించి ఆ తర్వాత పోలీసుల సహకారంతో విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, కాలనీలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని వారు చెప్పారు. కాలనీ వాసులు ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారి ప్రాంతంలో పోలీస్ పహారా ఉన్నా, ఇలాంటి ఘటనలు సంభవించడంతో భయభ్రాంతులకు లోనవుతున్నారు. పోలీసులు దొంగలను త్వరగా పట్టుకోవాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు.



# సంధ్య థియేటర్ ఘటనలో వివరణ ఇవ్వండి

## జాతీయ మానవ హక్కుల కమిషన్ నోటీసులు

**హైదరాబాద్,జనవరి 1తెలుగు వెలుగు:**

సంధ్య థియేటర్ ఘటనలో వివరణ ఇవ్వాలని తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ సీపీకి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) నోటీసులు జారీ చేసింది. డిసెంబరు 4న పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి న్యాయవాది రామారావు.. ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. ప్రీమియర్ షోకి అల్లు అర్జున్ రావడం, పోలీసులు లాఠీఛార్జ్ చేయడం వల్లే తొక్కిసలాట జరిగి రేవతి మృతి చెందిందని, బాలుడికి తీవ్ర గాయాలయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కమిషన్ సంధ్య థియేటర్ ఘటనపై సీనియర్ ర్యాంక్ పోలీసు అధికారితో విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఘటనపై నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది.




# అపహరణకు గురైన వ్యాపారవేత్త హత్య

**హైదరాబాద్,జనవరి 1తెలుగు వెలుగు:**

హైదరాబాద్ పంజాగుట్టలో అపహరణకు గురైన వ్యాపారవేత్త విష్ణురూపాని హత్యకు గురయ్యాడు. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. డిసెంబరు 29న పంజాగుట్టలో విష్ణురూపాని అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎస్ఆర్ నగర్‌లోని బుద్ధనగర్‌లో ఓ గది నుంచి దుర్వాసన వస్తుండటంతో బుధవారం స్థానికులు పోలీసులకు సమాచారమందించారు. ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించగా.. గదిలో విష్ణురూపాని మృతదేహం పడి ఉంది. గదికి బయట నుంచి తాళం వేసి ఉండటంతో హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# బస్సును ఢీకొట్టిన లారీ.. ప్రయాణికులకు గాయాలు

**సంగారెడ్డి, జనవరి 1తెలుగు వెలుగు:**

ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టడంతో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జహీరాబాద్‌లో ఓ ఆర్టీసీ బస్సు అల్గోల్ చౌరస్తా దాటుతుండగా వెనకనుంచి వచ్చిన ఓ లారీ బస్సును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది ప్రయాణికులు గాయపడ్డారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కొంపల్లిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

## పలు రెస్టారెంట్లలో అపరిశుభ్ర వాతావారణం గుర్తింపు

**హైదరాబాద్,జనవరి 1తెలుగు వెలుగు:**

హైదరాబాద్ నగరంలోని కొంపల్లిలో వివిధ రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు జరుపగా, కొన్ని రెస్టారెంట్లు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించడం లేదని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఉలవచారు, మల్నాడు కిచెన్, ట్రైన్ థీమ్ రెస్టారెంట్ లలో తనిఖీలు నిర్వహించారు అధికారులు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఈ రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించిన తర్వాత నిబంధనలను పూర్తిగా అనుసరించడం లేదని అధికారులు తెలిపారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు, కొన్ని రెస్టారెంట్లలో కంట్రోల్డ్ ఫుడ్ పద్ధతులు పాటించడం లేదని తెలిపారు. రేట్లతో సహా, ఈ రెస్టారెంట్లలో నాన్ వెజ్ ఐటమ్స్ లో సింథటిక్ ఫుడ్ కలర్స్ కలిపినట్లు అధికారుల గుర్తించారు. ఇది ఆహార పదార్థాలకు హానికరం కలిగిస్తాయని, ముఖ్యంగా ఆరోగ్యపరమైన రుగ్మతలు కలుగ చేస్తాయని తెలిపారు. అలాగే కిచెన్ లో బొద్దింకలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. కొన్ని ఆహార పదార్థాలు కుళ్లిపోయాయని, రెస్టారెంట్లలో కుళ్లిపోయిన టమాటాలు వాడుతున్నట్టు అధికారుల గుర్తించారు. ఇది భోజనాల పై ప్రభావం చూపుతుందని, ఆరోగ్యానికి ప్రమాదకరమవుతుందని తెలిపారు. కిచెన్ పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు. తుప్పు పట్టిన ఫ్రిజ్ లో ఫుడ్ ఐటమ్స్ స్టోర్ చేయడం వారి పరిశీలనలో వచ్చాయి. అలాగే ఆధికారులు, కొన్ని రెస్టారెంట్లలో ఎక్స్పైర్ అయిన ప్రొడక్ట్స్ ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా ఇతర ఆహార భద్రత నిబంధనలకు విరుద్ధంగా, కొన్ని రెస్టారెంట్లలో వెజ్, నాన్ వెజ్ వంటకాలను ఒకే ఫ్రిజ్లో నిల్వ చేయడం గుర్తించారు అధికారులు. అలాగే, కొన్ని రెస్టారెంట్లలో బటర్ అప్లై చేయడానికి పెయింటింగ్ బ్రష్ వాడుతున్నట్లు అధికారులు తెలిపారు.



# రాచకొండ పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

## దాదాపు 619 కేసులు నమోదు

**హైదరాబాద్,జనవరి 1తెలుగు వెలుగు:**

దేశ వ్యాప్తంగా న్యూఇయర్ సంబరాలు అంబరాన్ని అంటాయి. న్యూఇయర్ సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకున్నారు. కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. న్యూఇయర్ వేడుకల్లో నో ఆల్కహాల్ అంటూ పోలీసులు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తాగి వాహనాలు నడిపిన వారి పనిపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మందు సేవించిన వారిని పట్టుకున్నారు. వారిపై కేసులు కూడా నమోదు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. పెద్ద సంఖ్యలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు పోలీసులు. బుదవారం ఉదయం వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మందు సేవించి వాహనం నడిపిన అనేక మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో మద్యం సేవించిన అనేక మంది పోలీసులకు చిక్కారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 619 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. మల్కాజ్‌గిరి డివిజన్‌లో 230 కేసులు నమోదు కాగా భువనగిరి డివిజన్లో 84 కేసులు నమోదయ్యాయి. అలాగే ఎల్బీనగర్లో 232 కేసులు నమోదు అవగా.. మహేశ్వరంలో 47 కేసులు నమోదయ్యాయి. మరోవైపు పంజాగుట్టలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన పోలీసులు పెద్ద షాకే తగిలింది. వెంగల్‌రావు పార్క్ వద్ద మద్యం సేవించి వెళుతుండగా ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. సదరు వ్యక్తికి బ్రీత్ ఎన్‌లైజర్ టెస్ట్ నిర్వహించగా.. అందులో వచ్చిన సంఖ్య చూసి పోలీసులు అవాక్కయ్యారు. బ్రీత్ ఎనలైజర్ టెస్ట్‌లో 550 రీడింగ్ నమోదు అయ్యింది. 550 ఆల్కహాల్ రీడింగ్ రావడంతో ఆశ్చపోవడం పోలీసుల వంతైంది. వెంటనే ఆ వ్యక్తిపై కాప్స్ కేసు నమోదు చేశారు. అయితే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికి 550 పాయింట్స్ వచ్చిన ఆ వ్యక్తి మాత్రం.. తాను రేవంత్ అన్న తాలూకా అంటూ పోలీసుల ఎదుట బుకాయింపుకు దిగాడు.



# కొత్త ఏడాది వేళ భారీగా ట్రాఫిక్ ఉల్లంఘనలు

**ముంబయి,జనవరి 1తెలుగు వెలుగు:**

కొత్త సంవత్సరం వేళ భారీ సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకున్న క్రమంలో భారీగా ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదు అయ్యాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో కొత్త ఏడాది సంబరాల వేల పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయి. ఒక్క రాత్రిలోనే 17,800 వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించినట్లు పోలీసులు పేర్కొన్నారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నగరంలో పోలీసులు బుధవారం తెల్లవారుజాము వరకూ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి వద్ద నుంచి మొత్తం రూ.89.19 లక్షలను జరిమానాల రూపంలో విధించినట్లు చెప్పారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, సిగ్నళ్లు జంప్ చేయడం, డ్రంకన్ డ్రైవ్ కేసులు వీటిల్లో ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా.. నగరంలో 8 మంది అదనపు కమిషనర్లు, 29 మంది డిప్యూటీ కమిషనర్లు, 53 మంది అసిస్టెంట్ కమిషనర్లు, 2,184 మంది ఇన్‌స్పెక్టర్లు, 12 వేలకుపైగా కానిస్టేబుళ్లు రోడ్లపై విధులు నిర్వర్తించారని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# దుర్గమ్మ దయతో కొత్త సంవత్సరంలో ప్రజలకు మేలు జరగాలి : చంద్రబాబు

**అమరావతి,జనవరి1తెలుగు వెలుగు:**

నూతన సంవత్సరంలో ఆ దుర్గమ్మ తల్లి దయతో అందరికీ మేలు జరగాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. చంద్రబాబు నాయుడు బుధవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయానికి వచ్చిన సీఎంకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. టీటీడీ 2025 నూతన క్యాలెండర్‌ను, డైరీని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో రాష్ట్రానికి మేలు జరుగాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. సీఎం రాక సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎం వెంట హోం మంత్రి వంగలపుడి అనిత తదితరులున్నారు. నూతన సంవత్సరం తొలిరోజు ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. అమ్మవారి దర్శనానికి సుమారు 4 గంటల సమయం పడుతుందని ఆలయ అధికారులు వివరించారు.



# వైజాగ్ సెంట్రల్ జైల్లో కలకలం

## సెల్‌ఫోన్లను పాతిపెట్టిన ఖైదీలు

**విశాఖపట్నం, జనవరి1తెలుగు వెలుగు:**

వైజాగ్ సెంట్రల్ జైల్లో మొబైల్ ఫోన్లు దొరకడం ఏపీ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. రెగ్యులర్ తనిఖీల్లో భాగంగా పెన్నా బ్యారక్ సమీపంలో పోలీసులకు నాలుగు అడుగుల లోతులో పాతిపెట్టిన ఓ ప్యాకెట్ కనిపించింది. పెన్నా బ్యారక్ సమీపంలోని పూల కుండీల వద్ద భూమిలో 4 అడుగుల లోతులో ఈ ఫోన్లను కవర్‌లో పెట్టి పాతిపెట్టారు. వాటిపై రెండు రాళ్లు కప్పి పైన పూల కుండీని పెట్టారు. అనుమానాస్పదంగా కనిపించడంతో దాన్ని పరిశీలించగా అందులో రెండు సెల్‌ఫోన్లు, ఒక పవర్ బ్యాంక్, రెండు చార్జింగ్ వైర్లు, ఫోన్ బ్యాటరీ కనిపించాయి. సెల్‌ఫోన్లు దొరకడంతో పోలీసులు అప్రమత్తమై వాటిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ సెల్‌ఫోన్లలో సిమ్ కార్డులు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ విషయం తెలియగానే వైజాగ్ సీపీ శంఖబ్రత బాగ్చీ రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. సిమ్ కార్డులు దొరికన పెన్నా బ్యారక్‌లో రౌడీ షీటర్ హేమంత్ కుమార్ ఉన్నట్లుగా తెలుస్తోంది. విశాఖ సెంట్రల్ జైలు వివాదాలపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పందించారు. సెంట్రల్ జైల్లో పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. వ్యవస్థలు ఏ స్థాయిలో నిర్వీర్యమయ్యాయో అర్థమవుతోందని అన్నారు. జైల్లో గంజాయి, సెల్‌ఫోన్ల ఘటనపై సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.



# విజయవాడలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురి మృతి

**అమరావతి, జనవరి1తెలుగు వెలుగు:**

ఏపీలోని విజయవాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. విజయవాడలోని మార్టూరు మండలం దేగరమూడి సమీపంలో లారీ బైక్‌ను ఢీ కొట్టింది. బైక్‌పై వెళ్తున్న ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయం

## ఎరువుపై మరింత సబ్సిడీ

**న్యూఢిల్లీ, జనవరి1తెలుగు వెలుగు:**

ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ 2025 సంవత్సరంలో తొలిసారి సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. డీఏపీ ఎరువుపై రైతులకు ఇచ్చే సబ్సిడీని మరింత పెంచాలని నిర్ణయించింది. డీఏపీపై అదనపు భారాన్ని కేంద్రమే భరించనుంది. ఇకపై ఒక 50 కిలోల డీఏపీ బస్తా రూ.1350 కే లభ్యం కానుంది. కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చూకూరనుంది. అదేవిధంగా 'ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ'కి కేంద్రం రూ.800 కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. అంతేగాక పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని నిర్ణయించింది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న పలు ముఖ్యమైన ప్రాజెక్టులపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు ఓ ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలని కూడా సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది.



# ఒంటినిండా బంగారంతో శ్రీవారిని దర్శించుకున్న భక్తుడు

## సోషల్‌మీడియాలో వీడియో వైరల్

**తిరుమల, జనవరి1తెలుగు వెలుగు:**

న్యూ ఇయర్ సందర్భంగా తిరుమల శ్రీవారిని ఓ భక్తుడు దర్శించుకోవడం ఇప్పుడు వైరల్‌గా మారింది. ఏడుకొండల వాడిని రోజుకు లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారు కదా.. అందులో వింత ఏముందని అనుకుంటున్నారా! వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంలో వింత లేదు.. అయితే వచ్చిన భక్తుడు ఒంటి నిండా బంగారంతో రావడమే ఇప్పుడు అందర్నీ ఆకట్టుకుంటుంది. హైదరాబాద్‌కు చెందిన తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి కొండా విజయ్ కుమార్ మంగళవారం నాడు ఇంటి నిండా బంగారంతో తిరుమలకు వచ్చాడు. దాదాపు 5 కిలోల బంగారు ఆభరణాలను ధరించి అతను శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా క్యూలైన్‌లో వేచి ఉన్న విజయ్‌కుమార్ ధరించిన భారీ ఆభరణాలు.. మిగతా భక్తుల దృష్టిని ఆకర్షించాయి. మెడలో, చేతికి ఉన్న భారీ ఆభరణాలను భక్తులు ఆసక్తిగా పరిశీలించారు. అయితే బంగారంపై తనకు ఆసక్తి ఎక్కువ అని.. అందుకే ఇలా భారీ ఆభరణాలు చేయించుకుని, ధరిస్తున్నానని విజయ్‌కుమార్ తెలిపారు.....



# మద్యం మత్తులో కరెంట్ స్తంభం ఎక్కిన యువకుడు

## హాయిగా తీగల మీద నిద్ర.. ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆపేసిన స్థానికులు

**అమరావతి,జనవరి1తెలుగు వెలుగు:**

పీకలదాకా తాగిన తర్వాత మందుబాబులు వేసే చిందులు అన్నీ ఇన్నీ కావు.. వాళ్లు చేసే చేష్టలు నభూతో న భవిష్యత్తు అనిపించేలా ఉంటాయి. న్యూఇయర్ వేళ ఓ మందుబాబు చేసిన పని కూడా ఇప్పుడు అలాగే ఉంది. డిసెంబర్ 31కి దావత్ అని ఫుల్లుగా తాగిన ఓ మందుబాబు ఏకంగా పోల్ ఎక్కి కరెంటు తీగలపైనే పడుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం ఎం.సింగపురంలో మంగళవారం నాడు ఓ మందుబాబు హల్‌చల్ చేశాడు. డిసెంబర్ 31 అని పొద్దున్నే తాగేశాడు. అయినా చాలకపోవడంతో మందుకు డబ్బు కావాలని ఇంటికెళ్లి వాళ్ల అమ్మను అడిగాడు. కానీ ఆమె డబ్బులు ఇవ్వకపోవడంతో కోపంలో బయటకు వెళ్లిన అతను.. దగ్గరలో ఉన్న కరెంటు పోల్ ఎక్కేశాడు. మద్యం మత్తులో అతను విద్యుత్ స్తంభం ఎక్కడం చూసిన పలువురు అతని దగ్గరకు పరిగెత్తారు. కానీ వాళ్ల మాటలేమీ పట్టించుకోకుండా అతను పైకి ఎక్కేశాడు. దీంతో కరెంటు తీగలు ముట్టుకుంటాడేమో అన్న భయంతో స్థానికులు ట్రాన్స్‌ఫార్మర్ ఆపేశాడు.



# మిడ్జిల్ మండల కేంద్రంలో దుర్ఘటన

## ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో మహిళ సజీవ దహనం

**మహబూబ్‌నగర్,జనవరి1తెలుగు వెలుగు:**

ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో ఓ మహిళ సజీవ దహనమైన సంఘటన కలకలం రేపింది. మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండల కేంద్రంలో ఘటన చోటుచేసుకుంది. బుధవారం తెల్లవారుజామున కొత్త సంవత్సరం రోజునే ఈ ఘటన జరగడంతో ఆ ఇంట్లో తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన తుప్పుడ యాదమ్మ (55) కూతురు నాగమ్మతో కలిసి గత కొంతకాలంగా రేకుల ఇంట్లోనే నివాసం ఉంటోంది. నాగమ్మకు ఆరోగ్యం బాగలేక గత రెండు రోజులుగా పక్కనే ఉన్న తమ్ముడు తిరుపతయ్య ఇంట్లో ఉంది. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న యాదమ్మ మంగళవారం అర్ధరాత్రి దాటాక రేకుల షెడ్డులోని స్విచ్ బోర్డులో షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు దుప్పట్లకు అంటుకుని ఇంట్లో విపరీతంగా మంటలు చెలరేగాయి. గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న యాదమ్మ నిద్రలో తప్పించుకోలేక ఆ మంటల్లో సజీవదహనమైంది. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు ఇంటి నుండి పొగలు రావడం చూసిన చుట్టుపక్కలవారు యాదమ్మ కొడుకు తిరుపతయ్యకు సమాచారం ఇవ్వగా మంటలను ఆర్పి చూసేసరికి అప్పటికే తల్లి పూర్తిగా కాలిపోయి ఉంది. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కొత్త ఏడాది వేళ.. 89 లక్షల మేర ట్రాఫిక్ చలాన్లు జారీ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ముంబై: కొత్త సంవత్సరం సందర్భంగా పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టారు. రికార్డు స్థాయిలో సిబ్బందిని మోహరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు రూ.89 లక్షల మేర చలాన్లు జారీ చేశారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. దేశ వాణిజ్య రాజధాని ముంబై, న్యూ ఇయర్ వెల్‌కమ్ పార్టీలతో హోరెత్తింది. ఈ నేపథ్యంలో నగరంలో భారీగా పోలీసులను మోహరించారు. డిసెంబర్ 31న సాయంత్రం, రాత్రి వేళ ఎనిమిది మంది అదనపు కమిషనర్లు, 29 మంది డిప్యూటీ కమిషనర్లు, 53 మంది అసిస్టెంట్ కమిషనర్లు, 2184 మంది ఇన్స్పెక్టర్లు, 12,000 మందికి పైగా కానిస్టేబుళ్లు విధుల్లో ఉన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిఘా పెట్టారు.కాగా, న్యూ ఇయర్ ఈవ్ వేళ రూ.89 లక్షల మేర జరిమానాలను ముంబై ట్రాఫిక్ పోలీసులు విధించారు. ట్రాఫిక్ నేరాలకు సంబంధించి మొత్తం17,800 ఈ-చలాన్‌లు జారీ చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించినందుకు 2,893 చలాన్లు, హెల్మెట్ లేకుండా రైడింగ్‌కు 1,923, సిగ్నల్స్ జంపింగ్‌కు 1,731, ప్రజా రవాణా వాహనాలకు సంబంధించి 1,976, స్పీడ్ లిమిట్ ఉల్లంఘనలకు 842, సీటు బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేసినందుకు 432 చలాన్లు జారీ చేశారు.మరోవైపు మద్యం తాగి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు రద్దీ ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. డ్రంకన్ డ్రైవ్ నిర్వహించారు. దీంతో మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి 153 చలాన్లు జారీ చేశారు. అలాగే డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడటంపై 109, ట్రిపుల్ రైడింగ్‌కు 123, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడంపై 40, ప్రమాదకరంగా డ్రైవింగ్ చేసినందుకు రెండు చలాన్లు జారీ చేశారు. ఇలా న్యూ ఇయర్ ఈవ్ వేళ జారీ చేసిన చలాన్ల మొత్తం రూ.89,19,750 అని ట్రాఫిక్ పోలీస్ అధికారి వెల్లడించారు.

# మాజీ మంత్రి పేర్నినాని సతీమణికి మరోసారి నోటీసులు

**అమరావతి,జనవరి1తెలుగు వెలుగు:**



మచిలిపట్నం ప్రైవేట్ గోదాం నుంచి రేషన్ బియ్యం మాయం కేసులో వైసీపీకి చెందిన నాయకుడు, మాజీ మంత్రి పేర్నినాని సతీమణి జయసుధకు పోలీసులు మరోసారి నోటీసులు అందజేశారు. నిన్న రాత్రి పోలీసులు పేర్నినాని ఇంటికి వెళ్లగా ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో గోడకు నోటీసు అంటించివెళ్లిపోయారు.బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు బందరులోని ఆర్.పేట పోలీస్‌స్టేషన్‌కు రావాలని నోటీసులో పేర్కొన్నారు. ఇదే కేసులో పేర్ని జయసుధకు కోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. బెయిల్ మంజూరు సందర్భంగా పోలీసుల విచారణకు సహకరించాలని జడ్జి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే నలుగురిని విచారించి అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. నిన్న పేర్నినానిపై ఏ-6 నిందితుడని పోలీసులు తాజాగా కేసు నమోదు చేయగా ఏపీ హైకోర్టులో లంచ్ మోషన్‌లో పేర్నినాని ముందస్తు పిటిషన్ దాఖలు చేశారు. పరిశీలించిన కోర్టు ఈ కేసులో నానిపై వచ్చే సోమవారం ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# సిద్ధి వినాయక ఆలయంలో హరీశ్‌రావు పూజలు

**సంగారెడ్డి, జనవరి1తెలుగు వెలుగు:**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలో స్వయంభూ సిద్ధివినాయక ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రేజింత్‌లో స్వయంభూ సిద్ధివినాయక 225వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ పాలక మండలి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..స్వయంభూ సిద్ధి వినాయక జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సిద్ధి వినాయకుడు దినదినము ఆకారం పెంచుకుంటూ ఇక్కడికి వచ్చే భక్తుల కోరికలు నెరవేరుస్తూ వస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మహారాష్ట్ర, ఆస్ట్రేలియా నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చి స్వామి దర్శనం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం సిద్ధి వినాయక జయంతి ఉత్సవాలు గొప్పగా జరగడం సంతోషకరమైన విషయం. స్వామివారి పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొనడం మరింత సంతోన్ని చ్చిందన్నారు. ఇలాంటి విశిష్టత ఉన్న సిద్ధి వినాయకుడిని మరెక్కడా మనం చూసి ఉండమన్నారు. నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించానన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు, తదితరులు ఉన్నారు.



# బోరుబావి నుంచి బాలిక వెలికితీత

## పదిరోజుల తరవాత ఎట్టకేలకు ఆపరేషన్ సక్సెస్

**జయపుర,జనవరి1తెలుగు వెలుగు:**

రాజస్థాన్‌లోని కోర్‌పుత్లీ జిల్లాలో ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిన బాలికను అధికారులు.. 10రోజుల తర్వాత ఎట్టకేలకు చిన్నారిని వెలికితీశారు. అనంతరం ఆసుపత్రికి తరలించారు. అయితే, చిన్నారి ప్రస్తుత పరిస్థితిపై అధికారులు ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కోర్‌పుత్లీ జిల్లాలోని కిరాట్‌పుర గ్రామానికి చెందిన మూడేళ్ల చేతన డిసెంబరు 23న తన తండ్రితో కలిసి పొలానికి వెళ్లింది. అక్కడ ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిపోయింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే అధికారులను ఆశ్రయించారు. దీంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి భారీ ఆపరేషన్ చేపట్టారు. తొలుత హుకప్‌టెక్నిక్‌తో చిన్నారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. సఫలం కాకపోవడంతో బోరుబావికి సమాంతరంగా సొరంగాన్ని తవ్వారు. ర్యాట్‌హోల్ మైనర్స్‌ను రంగంలో దించారు. పాలింగ్ మిషన్‌తో బోర్‌వెల్‌కు సమాంతరంగా 170 అడుగుల సొరంగాన్ని తవ్వారు. ఆమెను చేరుకునే మార్గంలో పెద్ద బండరాయి అడ్డుగా ఉండటంతో ఆపరేషన్‌కు ఆటంకం ఏర్పడింది. ఇదే సమయంలో పైప్‌ల ద్వారా లోపలికి ఆక్సిజన్ పంపించడంతోపాటు.. కెమెరాల్లో బాలిక కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించారు. చివరకు 10రోజుల తర్వాత చిన్నారని బయటకు తీసుకువచ్చారు.

# న్యూఇయర్ వేడుకల్లో అపశృతి.. ఒకరి మృతి

**అమరావతి, జనవరి1తెలుగు వెలుగు:**

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ సంతోషంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలు జరుపుకున్న ఆ కుటుంబంలో ఒక్కసారిగా విషాదం నెలకొంది. విశాఖపట్నం గాజువాక పట్టణంలో వడ్లపూడి రజకవీధిలో నిన్న రాత్రి న్యూ ఇయర్ సెలబ్రెషన్స్‌లో భాగంగా క్రాకర్ కాలుస్తుండగా ఒక్కసారిగా పేలి,సుద్దమళ్ల శివ అనే వ్యక్తి నుదుడిపై తీవ్రగాయమై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే కూర్మన్నపాలెం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని నిర్ధారించడంతో స్నేహితులు, కుటుంబ సభ్యులు బోరున రోధించారు. బుధవారం ఘటనా స్థలాన్ని పరిశీలించిన దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# టీమిండియా ఆటతీరుతో బేజార్

## తీవ్ర ఒత్తిడిలో హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్

**న్యూఢిల్లీ,జనవరి 1తెలుగు వెలుగు:**

మెల్‌బోర్న్ టెస్టులో ఓటమి.. మరోవైపు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలు పూర్తిగా సంక్లిష్టం.. ఈనేపథ్యంలో టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం పూర్తిగా వేడెక్కినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇటీవల టీమ్ఇండియా ఫలితాలతో తీవ్ర ఒత్తిడిలో ఉన్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆటగాళ్లపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్లు సమాచారం. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలోని నాలుగో టెస్టులో తీవ్రంగా నిరాశపరిచిన స్టార్‌ప్లేయర్ల ఆటతీరుపై గంభీర్ గ÷ర్ అయినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. మెల్‌బోర్న్ టెస్టులో ఓటమి అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌కు తిరిగివచ్చిన ఆటగాళ్లపై అతడు మండిపడినట్లు తెలుస్తోంది. ఇక చేసింది చాలు అని పేర్కొనట్లు సమాచారం. కొంతమంది ఆటగాళ్లు పేలవ షాట్లు ఆడి వికెట్లు కోల్పోవడంపై ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. కోచ్‌గా బాధ్యతలు చేపట్టగానే.. ఆటగాళ్లు వారి మార్గాల్లోనే ఆడేందుకు గంభీర్ ఆరు నెలలు స్వేచ్ఛ ఇచ్చాడని.. కానీ ఇప్పుడు అదంతా ముగిసిందని పలువురు అంటున్నారు. ఇప్పటినుంచి జట్టు వ్యూహాలకనుగుణంగా ఆడనివారిపై వేటు వేసే దిశగా చర్యలు ఉంటాయని అతడు సంకేతాలు ఇచ్చినట్లు చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మ్యాచ్‌కనుగుణంగా గంభీర్ తీసుకుంటున్న వ్యూహాలకు.. మైదానంలో ప్లేయర్ల ఆటతీరుకు మధ్య పొంతన ఉండటం లేదనే దానిపై చర్చ నడుస్తోంది. ఇటీవల ముగిసిన టెస్టులో రిషభ్ పంత్ బాధ్యతారాహిత్యంగా ఆడి వికెట్ సమర్పించు కున్నాడు. అదే మ్యాచ్‌ను కోల్పోవడంలో కీలకంగా మారింది. మరోవైపు కోహ్లి మరోసారి తన బలహీనతను చాటుకొని స్లిప్‌లో చిక్కాడు. ఇక రోహిత్ శర్మ ఏ స్థానంలో వచ్చినా.. రాణించలేకపోతున్నాడు. మెల్‌బోర్న్ టెస్టులో రెండో ఇన్నింగ్స్‌ను జాగ్రత్తగా ప్రారంభించినప్పటికీ.. చివరికీ తన పాత ఆటతీరునే కొనసాగించి విఫలమయ్యాడు. ఇలా సీనియర్ల ఆటతీరు గంభీర్‌ను బాధించిందని.. త్వరలోనే తీవ్రమైన చర్యలకు అతడు సిద్ధమవుతున్నట్లు సమాచారం. రాహుల్ ద్రవిడ్ అనంతరం హెడ్ కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. టీమ్ఇండియాకు మిశ్రమ ఫలితాలే వస్తున్నాయి. శ్రీలంకతో వన్డే సిరీస్‌లో ఓటమి, స్వదేశంలో న్యూజిలాండ్‌పై వైట్‌వాష్, తాజా బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో కోచ్‌పైనా విమర్శలు వస్తున్నాయి. జట్టు ఎంపిక విషయం, వ్యూహాల్లో గంభీర్ పాత్ర ఏంటనే దానిపై పలువురు ప్రశ్నలు సంధిస్తున్నారు.



# న్యూ ఇయర్ వేడుకల్లో భారీగా ఆన్‌లైన్ బిజినెస్

## భారీగా ఆర్డర్ చేసిన కండోమ్స్..లో దుస్తులు

## ఫుడ్‌కు యధావిధిగానే పెరగిన డిమాండ్

**న్యూఢిల్లీ,జనవరి 1తెలుగు వెలుగు:**

భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ 2025 సంవత్సరానికి ఆహ్వానం పలికాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా భారత్‌లో ఏ వస్తువుల ఎక్కువగా ఆర్డర్ చేశారో తెలుసుకోవాలని చాలా మందికి ఆసక్తి ఉంటుంది. కొందరు ఫుడ్ ఆర్డరిస్తే, కొందరు డ్రింక్స్ పెడుతుంటారు. డిసెంబర్ 31న భారతీయులు ఎక్కువగా ఆర్డర్ చేసిన ఐటమ్స్ వివరాలను ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజాలు బ్లింకిట్, స్విగ్గీ, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ షేర్ చేశాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అత్యంత ప్రజాదరణ పొందిన వస్తువుల వివరాలను నెటిజన్లతో షేర్ చేసుకున్నారు. ఊహించినట్లుగానే కొత్త సంవత్సరంలో పార్టీలు బాగా జరిగాయి. దేశవ్యాప్తంగా ప్రజలు స్నాక్స్ ఎక్కువ బుక్ చేసుకున్నారు. రాత్రి 8 గంటల వరకే బ్లింకిట్‌లో 2.3 లక్షల ఆలూ భుజియా ప్యాకెట్లు డెలివరీ అయ్యాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో సైతం గత రాత్రి 7.30 గంటలకే నిమిషానికి 853 చిప్స్ ఆర్డర్‌లు వచ్చాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ లో అత్యధిక బుకింగ్స్ పాలు, చిప్స్,చాక్లెట్, ద్రాక్ష, పన్నీర్ ఐటమ్స్ ఉన్నాయని వెల్లడించింది. కూల్ డ్రింక్స్, ఐస్ క్యూబ్స్ కూడా భారీగా ఆర్డర్ చేశారు. మంగళవారం రాత్రి 8 గంటల వరకే బ్లింకిట్ ద్వారా డెలివరీ 6,834 ఐస్ క్యూబ్స్ ప్యాకెట్లు, అదే సమయానికి బిగ్ బాస్కెట్‌లో ఐస్ క్యూబ్‌ల ఆర్డర్‌లు 1290 శాతం పెరిగాయి. 7:41 గంటల సమయంలో 119 కిలోలు ఐస్ క్యూబ్స్ డెలివరీ అయ్యాయని స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ట్వీట్ చేసింది. బిగ్‌బాస్కెట్‌లో నాన్ ఆల్కహాలిక్ డ్రింక్స్ విక్రయాలు 552 శాతం పెరిగాయి. డిస్పోజబుల్ కప్పులు, ప్లేట్‌ల ఆర్డర్స్ సైతం 325 శాతం పెరిగాయి. సోడా, మాక్‌టెయిల్ విక్రయాలు సైతం 200 శాతం పెరిగాయి. న్యూ ఇయర్ సందర్భంగా అత్యధిక విక్రయాలు జరిగిన మరో ఐటమ్ కండోమ్స్.



డిసెంబర్ 31 మధ్యాహ్నం వరకే స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ 4,779 ప్యాక్‌ల కండోమ్స్ డెలివరీ చేసింది. సాయంత్రం తరువాత నిరోధ్‌ల విక్రయాలు మరింత పెరిగాయి. బ్లింకిట్‌లో సైతం కండోమ్ అమ్మకాలు భారీగా పెరిగాయి. 1.2 లక్షల కండోమ్‌ల ప్యాకెట్లు డెలివరీ చేశామని వెల్లడించారు. లో దుస్తులు సైతం కొందరు ఆర్డర్ పెట్టడం విశేషం.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కస్టమర్ కళ్లకు గంతలు కట్టి, చేతికి సంకెళ్లు కావాలని ఆర్డర్ చేసినట్లు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ట్వీట్ చేసింది. వీటితో పాటు గతంలో ఎన్నడూ లేనంతగా కూల్ డ్రింక్స్, చిప్స్ విక్రయాలు పెరిగాయంటే ఎక్కువగా ఇంట్లో కుటుంబసభ్యులతో న్యూ ఇయర్ జరుపుకున్నారని ఈకామర్స్ దిగ్గజాలు చెబుతున్నారు.

# ఇంటివాడు కాబోతున్న యువ ఎంపి తేజ్వీ

**బెంగళూరు,జనవరి 1తెలుగు వెలుగు:**

దేశంలోనే అత్యంత పిన్న వయస్సు ఎంపీలలో ఒకరిగా గుర్తింపు పొందిన తేజస్వి సూర్య ఓ ఇంటివారు కాబోతున్నారు. బెంగళూరు దక్షిణ లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండోసారి గెలిచిన ఆయన చెన్నైకు చెందిన ప్రముఖ గాయని, శాస్త్రీయ సంగీతం, భరతనాట్య కళాకారిణి అయిన శివశ్రీ స్కంద ప్రసాద్‌ను వివాహం చేసుకోనున్నారు. ఈ విషయాన్ని బెంగళూరులో ఆయన స్వయంగా ప్రకటించారు. మార్చి 24న ముహూర్తం నిర్ణయించినట్లు వెల్లడించారు. శివశ్రీ.. మద్రాస్ విశ్వవిద్యాలయం నుంచి భరతనాట్యంలో ఎంఏ, మద్రాస్ సంస్కృత కళాశాలలో సంస్కృతంలో ఎంఏ పూర్తి చేశారు.



# 16 మంది టీచర్లపై వేటు

**హైదరాబాద్, జనవరి 1తెలుగు వెలుగు:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మి, కిరణ్‌కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు. యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.




# పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన కేటీఆర్

**హైదరాబాద్,జనవరి 1తెలుగు వెలుగు:**

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన 2025 క్యాలెండర్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహముద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.



## ఫార్ములా ఈ కేసు

# లొట్టపీసు కేసు

మొదటిపేజీ తరువాయి

ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు.జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. రేసు కావాలని తాను నిర్ణయం తీసుకున్నాని.. వద్దనేది రేవంత్ నిర్ణయమన్నారు. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. ' నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్ రెడ్డి.. ఒక ముఖ్యమంత్రినా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది మెదటి హాఫ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు.. వచ్చే అక్టోబర్ వరకు సమయముందని తెలిపారు. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. రైతుబరోసాతో రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తిరుగుబాటు రాబోతోందన్నారు. రైతుభరోసా కొందరకికే ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు అని ప్రశ్నించారు. బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజిస్ట్రేషన్లు ఇవ్వాలని రేవంత్‌కు లేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వమే కోర్టులో కేసులు వేయిస్తోందన్నారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ÷ూగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్.. హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిన్న (డిసెంబర్ 31) విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు ఈకేసు సంబంధించి హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి రేపు (జనవరి 2) ఈడీ ముందుకు విచారణకు హాజరుకానున్నారు. అలాగే జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హాజరవుతారు. వీరిద్దరి విచారణ మీద ఈనెల 7 కేటీఆర్ ఈడీ విచారణకు హాజరుకావాలా వద్దే అనేదానిపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**హైదరాబాద్,జనవరి 1తెలుగు వెలుగు:**

కొత్త సంవత్సరం వేడుకలు మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. చిన్నా, పెద్దా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో భాగస్వాములై.. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. ఇక న్యూ ఇయర్ సంబురాలు ముగియడంతో.. బుధవారం ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆలయాలకు భక్తులు తరలి వెళ్తున్నారు. నూతన సంవత్సరం రోజున తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, అంతా శుభం జరగాలని భక్తులు కోరుకుంటున్నారు. ఇక భక్తుల తాకిడిని ముందే ఊహించిన ఆలయాల అధికారులు.. వారి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ, జోగులాంబతో పాటు ఇతర ఆలయాలకు భక్తులు బారులు తీరారు. దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. హైదరాబాద్ నగరంలోని చిలుకూరు బాలజీ టెంపుల్, బిర్లా మందిర్, పెద్దమ్మ తల్లి ఆలయం, జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్‌లోని టీటీడీ ఆలయాలు, పద్మారావు నగర్‌లోని స్కంధగిరి టెంపుల్‌కు భక్తులు పోటెత్తారు.



# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## మృతి చెందిన భార్యాభర్తలు

**జగిత్యాల,జనవరి 1తెలుగు వెలుగు:**

ధర్మపురి పట్టణంలోని జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. బైక్‌పై వెళ్తున్న ఇద్దరు దంపతులను వేగంగా వచ్చిన ఓ కారు ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. భర్త అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, భార్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతులను రామయ్యపల్లె గ్రామానికి చెందిన కూస చంద్రయ్య(60), కూస భాగ్యమ్మ(55)గా పోలీసులు గుర్తించారు. న్యూ ఇయర్ సందర్భంగా రాత్రి ధర్మపురి చర్చిలో ప్రార్థనల నిమిత్తం దంపతులిద్దరూ వెళ్లారు. ప్రార్థనల అనంతరం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా జాతీయ రహదారిపై వారి బైక్‌ను కారు ఢీకొట్టింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




# లక్నోలో దారుణం

## తల్లితో నలుగురు చెల్లెళ్లను హత్య చేసిన యువకుడు

**లక్నో, జనవరి 1తెలుగు వెలుగు:**

ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో దారుణం జరిగింది. ఓ హెూటల్‌లో తన తల్లితో పాటు నలుగురు చెల్లెళ్లను హత్య చేశాడు ఓ యువకుడు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సెంట్రల్ లక్నో డిప్యూటీ కమిషనర్ రవీణ త్యాగి తెలిపిన వివరాల ప్రకారం.. రాజధాని లక్నోలోని శరణ్‌జిత్ హెూటల్‌లో ఓ యువకుడు తన తల్లి, నలుగురు చెల్లెళ్లతో దిగాడు. తల్లి, చెల్లెళ్లు గాఢ నిద్రలోకి జారుకున్న తర్వాత సోదరుడు అత్యంత దారుణంగా హతమార్చాడు. హెూటల్ సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతులను ఆలియా(9), అల్షియా(19), అక్ష(16), రహమీన్(18), తల్లి ఆస్మాగా పోలీసులు గుర్తించారు. నిందితుడు ఆర్షద్(24) ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. కుటుంబ కలహాల కారణంగానే ఆర్షద్ తన కుటుంబ సభ్యులను హతమార్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. వీరంతా ఆగ్రాకు చెందిన వారని పోలీసులు పేర్కొన్నారు.



# సూర్యపేట జిల్లాలో విషాదం

## వ్యక్తిని బలిగొన్న భూ తగాదాలు

**సూర్యాపేట,జనవరి 1తెలుగు వెలుగు:**

సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. భూతగాదాలు ఓనిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు పిలిచి ఓ వ్యక్తిని దారుణంగా హతమార్చారు. ఈ విషాదకర సంఘటన చివ్వెంల మండలం లక్ష్మి తండాలో చోటు చేసుకుంది. తండాకు చెందిన ధరావత్ శేషు(39)కు అదే తండాకు చెందిన తన ప్రత్యర్థులతో కొంత కాలంగా భూ వివాదాలు చేటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో శేషు ప్రత్యర్థులు న్యూఇయర్ వేడుకలకు పిలిచి కత్తితో గొంతు కోసి దారుణంగా హతమార్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. శేషు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# నేడు గేమ్ ఛేంజర్ ట్రైలర్ రిలీజ్

రామ్ చరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయంరానే వచ్చేసింది. 'గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ట్రైలర్‌ను న్యూ ఇయర్ కానుకగా జనవరి 02 సాయంత్రం 5.04 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా న్యూ ఇయర్ విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియార అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. సూపర్ రెస్పాన్స్‌తో దూసుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రైలర్ కోసం వెయిట్ చేస్తున్నారు అభిమానులు.

# షూటింగ్ షురూ..

## ఎస్ఎస్ రాజమౌళి, మహేష్‌బాబు కాంబో భారీ సినిమా

సూపర్‌స్టార్ మహేష్ బాబు హీరోగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో పాన్ వరల్డ్ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే! ప్రీ ప్రొడక్షన్ వర్క్ జోరుగా సాగుతోంది అయితే. సినిమా సెట్స్ మీదకు ఎప్పుడు వెళుతుంది? అని ప్రేక్షకులంతా ఆతురతగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు వాళ్లందరికీ గుడ్‌న్యూస్ అందింది. జనవరి 2వ తేదీ, గురువారం నాడు పూజా కార్యక్రమాలతో మహేష్ బాబు, ఎస్ఎస్ రాజమౌళి సినిమా లాంఛనంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో ఉదయం పది గంటలకు ఓపెనింగ్ జరుగుతుంది. మామూలుగా తన సినిమా ప్రారంభోత్సవానికి మహేష్ బాబు హాజరు కారు. మరి ఈ సినిమాకు వస్తాడా లేదా అన్నది చూడాలి. ఈ కార్యక్రమానికి పరిశ్రమలో ప్రముఖులతోపాటు వంద మందికి పైగా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిసింది. 'ఆర్ఆర్ఆర్' సినిమా చిత్రీకరణలో కొంత భాగం అల్యూమినియం ఫ్యాక్టరీలోనే షూటింగ్ చేశారు. ఆ సమయంలోను రాజమౌళి ఆఫీస్ అక్కడే ఏర్పాటు చేశారు. బాహుబలి కోసం రామోజీ ఫిలిం సిటీలో చిత్రీకరణ చేసినప్పుడు తన ఆఫీసును అక్కడే ఏర్పాటు చేశారు రాజమౌళి. ఇప్పుడు కూడా అంతే... అల్యూమినియం ఫ్యాక్టరీలో మహేష్ బాబు సినిమా షూటింగ్ కొంత చ్టేసలా ప్లాన్ చేస్తున్నారు. అందుకని ఆఫీస్ అక్కడ ఏర్పాటు చేశారు. సుమారు ఏడాదిగా అక్కడ ఈ సినిమా పనులు చేస్తున్నారని సన్నిహితుల నుంచి సమాచారం. ఈ సినిమా మొదటి షెడ్యూల్ ఆఫ్రికాలో జరగనుంది. కొన్ని రోజుల క్రితం కెన్యాలోని అంబోసెలి నేషనల్ పార్క్ వెళ్లిన రాజమౌళి, లొకేషన్ రెక్కీ నిర్వహించి వచ్చారు. ఆయనతో పాటు తనయుడు ఎస్ఎస్ కార్తికేయ కూడా ఉన్నారు. ఇప్పుడు ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ ఆఫ్రికాలో ప్లాన్ చేస్తున్నారు. కెన్యాతోపాటు సౌత్ ఆఫ్రికాలోని కొన్ని లొకేషన్లలో కూడా షూటింగ్ చ్టేస అవకాశం ఉందని తెలిసింది. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్. నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.







# 6న హరిహర వీరమల్లు పాట రిలీజ్

ప్రాంతీయ భాషా చిత్రాలతోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అతికొద్ది మంది కథానాయకులలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్ర పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అభిమానులు, ప్రేక్షకుల్లో ఉత్సాహం నింపే వార్తను తాజాగా నిర్మాతలు పంచుకున్నారు. 'హరి హర వీర మల్లు' నుంచి 'మాట వినాలి' అంటూ సాగే మొదటి గీతాన్ని జనవరి 6వ తేదీన ఉదయం 9:06 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ప్రత్యేక పోస్టర్ ను వదిలారు. తుఫానుకి ముందు ప్రశాంతతలా, యుద్ధానికి ముందు చిరునవ్వు చిందిస్తూ ప్రశాంతంగా కనిపిస్తున్న యోధుడిలా ఉన్న పవన్ కళ్యాణ్ లుక్ పోస్టర్ లో ఆకట్టుకుంటోంది.





### ముద్దులతో కొత్త సంవత్సరానికి

# స్వాగతం పలికిన సోనాక్షి దంపతులు

బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా దంపతులు 2025 సంవత్సరానికి వినూత్న రీతిలో స్వాగతం పలికారు. ముద్దుల్లో మునిగిపోతూ ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన వీడియోను సోనాక్షి కపుల్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. ఆ వీడియోలో సోనాక్షి సిన్హా అభిమానులను ఉద్దేశంచి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు అని చెబుతూ కనిపిస్తుంది. ఆ తర్వాత తన భర్త జహీర్ ఇక్బాల్ చెంపపై ముద్దు పెట్టింది. ఈ సమయంలో వారి వెనుక న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి ఫైర్ క్రాకర్స్ పేలుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. వేడుకలను వీక్షిస్తూ సోనాక్షి మరోసారి భర్త మెడపై ముద్దుపెట్టగా.. అందుకు స్పందనగా జహీర్ కూడా సోనాక్షి తల నిమురుతూ ముద్దులు పెట్టాడు. ఈ వీడియోను సోనాక్షి దంపతులు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. 'హమారా హ్యాప్పీ న్యూ ఇయర్ హొగయా.. హ్యాప్పీ న్యూ ఇయర్ ఫ్రమ్ సిడ్నీ అనే క్యాప్షన్ ఇచ్చారు.

# కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిసిన సినీ ప్రముఖులు



కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ టాలీవుడ్ అగ్ర నటులు సోషల్ మీడియా వేదికగా అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.మెగాస్టార్ చిరంజీవి కొత్త ఏడాది సందర్భంగా.. 2024కి వీడ్కోలు చెబుతూ.. 2025కి స్వాగతం.. ఈ కొత్త సంవత్సరం మరింత ప్రకాశవంతంగా విస్తరించాలని, కొత్త ఆశలు, ఆకాంక్షలు సాకారం చేసుకునే శక్తిని అందివ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భారతీయ సినిమా వైభవం మరింత ప్రకాశవంతంగా విస్తరించాలి. కొత్త సంవత్సరమంతా ప్రేమతో కలిసిమెలిసి ఉంటూ అందరితో ఆనందాన్ని పంచుకోవాలని కోట్లాదిమంది అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రెగొరియన్ క్యాలెండర్ ప్రకారం మొదలవుతోన్న నూతన సంవత్సరం సందర్భంగా ప్రతిఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి నటుడు పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. పుష్ప 2 సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ న్యూ ఇయర్ విషెస్ తెలుపుతూ.. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. నా అభిమానులందరికీ హ్యాపీ న్యూ ఇయర్. లవ్ యూ ఆల్ అంటూ రాసుకొచ్చాడు. నూతన సంవత్సర శుభాకాంక్షలు.. ఈ ఏడాది మరింత ఆనందాన్ని, విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా అంటూ ఎన్టీఆర్ రాసుకొచ్చాడు.

### కొత్త సంవత్సరంలో అలరించనున్న

# సినిమాలు ఇవే...



కొత్త సంవత్సరం కొంగొత్త ఆశలు, ఆకాంక్షలతో వచ్చేసింది. అయితే 2024 ఏడాది సినిమా ప్రేక్షకులకు మంచి అనుభవాలను నింపి వెళ్లిన విషయం తెలిసిందే. గుంటూరు కారంతో మొదలైన కొత్త ఏడాది.. ఆ తర్వాత హన్ మాన్, కల్కి, సరిపోదా శనివారం, లక్కీ భాస్కర్, పుష్ప 2 ది రూల్ వంటి సినిమాలతో మర్చిపోలేని జ్ఞాపకాలను మిగిల్చింది. అయితే ఈ ఏడాది కూడా

పెద్ద సినిమాలతో పాటు చిన్న సినిమాలు అలరించబోతున్నాయి. ఈ క్రమంలోనే జనవరిలో బాక్సాఫీసు ముందుకు రానున్న చిత్రాలేవో చూసేద్దాం. ఈ ఏడాది టాలీవుడ్‌లో తెలుగు సినిమా కాకుండా ఒక మలయాళం డబ్బింగ్ చిత్రం బోణీ కొడుతుంది. మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం మార్కో. హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. యాక్షన్ జానర్‌లో ఈ సినిమా వచ్చింది. డిసెంబర్ 20న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. 5 రోజుల్లో రూ.50 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను తెలుగులో విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సినిమాను తెలుగులో జనవరి 01న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు మేకర్స్. మలయాళ నటుడు టొవినో థామస్, సౌత్ క్వీన్ త్రిష ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం 'ఐడెంటిటీ'. అఖిల్ పాల్, అనాస్ ఖాన్ ఈ సినిమాకు సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. ఈ చిత్రం జనవరి 02న ప్రేక్షకుల ముందుకు రానుంది.

**గేమ్ ఛేంజర్**

ప్రతి సంక్రాంతిలాగే ఈ సంక్రాంతి కూడా రసవత్తరంగా సాగబోతుంది. జనవరి 10న రామ్ చరణ్ గేమ్ ఛేంజర్‌తో మొదలవ్వనున్న ఈ పోటీ తర్వాత వెంకటేశ్, బాలకృష్ణతో పాటు డబ్బింగ్ సినిమాలు రానున్నాయి. రామ్ చరణ్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా వస్తుడటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి.

**'డాకు మహారాజ్'**

గేమ్ ఛేంజర్ వచ్చిన రెండు రోజులకే బాక్సాఫీస్ మీద దండయాత్ర చేయడానికి 'డాకు మహారాజ్' అంటూ వస్తున్నాడు బాలయ్య. బాలకృష్ణ హీరోగా రూపొందుతున్న ఈ యాక్షన్ డ్రామాలో శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలుగా నటిస్తుండగా.. 'వాల్తేరు వీరయ్య' సినిమాతో 2023 సంక్రాంతికి హిట్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.

**సంక్రాంతికి వస్తున్నాం**

సంక్రాంతి రేసులో ఉన్న మరో పెద్ద సినిమా సంక్రాంతికి వస్తున్నాం. వెంకటేశ్‌కి ఎఫ్2, ఎఫ్ 3 వంటి సూపర్ హిట్లు అందించిన దర్శకుడు అనిల్ రావిపుడి మరోసారి జతకట్టిన విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబోలో వస్తున్న చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రం జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఇవే కాకుండా హిందీ నుంచి కంగనా రనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ' సినిమాని జనవరి 17న తీసుకురాబోతుండగా.. సోనూసూద్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న 'ఫతేహ్' జనవరి 10న రిలీజ్ కానుంది.

# పుట్టపర్తి సాయిబాబా సన్నిధిలో సాయి పల్లవి



కొత్త ఏడాది సందర్భంగా అందరూ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో మునిగితేలుతుంటే సాయి పల్లవి మాత్రం ఆధ్యాత్మికం వైపు వెళ్లింది. కొత్త సంవత్సరం కానుకగా.. ప్రపంచ ప్రసిద్ధి చెందిన పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబాను దర్శించుకుంది సాయి పల్లవి. కుటుంబంతో కలిసి పుట్టపర్తికి వెళ్లిన సాయిపల్లవి ప్రత్యేక పూజలు నిర్వహించింది. అనంతరం బాబా నామస్మరణ చేస్తూ ఆధ్యాత్మికతను చాటుకుంది. ఈ సందర్భంగా పట్టుచీరలో సంప్రదాయంగా మెరిసి ఆకట్టుకుంది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690